



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం శ్రీ సత్యసాయి

మంగళవారం, 10 జూన్ 2025

పేజిలు 13


# అసలెవ్వరు.. నకలీలెవ్వరు..!?

- తెలపాల్సిందెవ్వరు.. తెలియజేయాల్సింది ఇంకెవ్వరు..
- పాఠశాలల గుర్తింపు విషయంలో తల్లిదండ్రులకు తెలియజేయాల్సిన బాధ్యత విద్యా శాఖకు లేదా..
- ప్రకటనతో చేతులు దులుపుకుంటామంటే సరిపోతుందా..?
- గుర్తింపు పొందిన పాఠశాలల జాబితాను విడుదల చేస్తే సరిపోదా...
- ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల దురాగతాలపై "నేటి దినపత్రిక సూర్య"లో వరస కథనాలు..



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అసలెవ్వరు.. నకలీలెవ్వరు...!!? తెలపాల్సిందెవ్వరు.. తెలియజేయాల్సింది ఇంకెవ్వరు.. అనంతపురం జిల్లాలో గుర్తింపు పొందిన పాఠశాలల వివరాలు తల్లిదండ్రులకు తెలియజేయాల్సిన బాధ్యత విద్యాశాఖకు లేదా...? ఇప్పుడు ఇవే ప్రశ్నలు సర్వత్ర వినిపిస్తున్నాయి. అనంతపురం జిల్లా వ్యాప్తంగా ఎన్ని ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు గుర్తింపు పొందాయి. ఒక గుర్తింపుతో అనుబంధంగా ఎన్ని బ్రాంచీలు నడుపుతున్నాయి. ఇలాంటి విషయాలు అంశాలు జిల్లా విద్యాశాఖ అధికారులకు తెలియవా అంటే అంతకు మించిన పొరపాటు మరొకటి ఉండదేమో. జిల్లా విద్యాశాఖ అధికారులకు అన్ని విషయాలు తెలుసు.

మిగతా 4లో

# వైసీపీ సేవలో ధర్మవరం ఐసిడిఎస్.!

- ఆ ఇద్దరు లీడర్లు చెప్పిందే అధికారినికి వేదం
- కూటమి సానుభూతిపరులన్న ముద్ర వేసి..
- పదోన్నతులపై వేధింపులు - అక్రమ వసూళ్లకు ప్రతి సెక్టార్కు ఇద్దరు ఏర్పాటు


సూర్య
31 May 2025 - Page 1
ధర్మవరం ఐసిడిఎస్‌లో
అవినీతి తిమింగలం..

ధర్మవరం మేజర్ న్యూస్: ప్రభుత్వం మారి కచ్చితంగా ఏడాది పూర్తయిన ఆ కార్యాలయంలో ఇంకా ఆ అధికారిని వైసీపీ సేవలో మునిగితేలుతోంది. వైసిపి ముసుగులో లీడర్లుగా చలామణి అవుతున్న ఇద్దరు వ్యక్తుల చేతుల్లో కీలుబొమ్మగా మారి కూటమి ప్రభుత్వాన్నే శాసించే స్థాయికి వచ్చింది. కూటమిలోని ఏ పార్టీ వారైనా పలానా సమస్యను పరిష్కరించాలని ఇప్పటికి మొరపెట్టుకుంటున్న ఏ ఒక్క చిన్న పని చేయకపోయినా వైసీపీకి మాత్రం అగ్ర తాంబూలం యిస్తున్నారన్న విమర్శలు బహిరంగంగా వినిపిస్తున్నాయి. ఆ కార్యాలయమే ధర్మవరం ఐసిడిఎస్. కూటమి ప్రభుత్వము వచ్చిన గత ప్రభుత్వ హయాంలో చేసిన నిర్వాహకాలు ఇంకా కొనసాగించడం చూస్తుంటే ఎన్డీఏ ప్రభుత్వంలో ఉన్నామా లేదా వైసిపి ప్రభుత్వం లో ఉన్నామా అన్న అనుమానాలు ఆ కార్యాలయం లోకి వెళితే తప్ప అసలు నిజం తెలియని పరిస్థితి అక్కడ నెలకొంది. వైసీపీ సేవలో నిత్యం పరితపిస్తూ కూటమి సానుభూతిపరుల మనే ముద్ర వేసి కొందరు ఆయాలను, అంగన్వాడీ టీచర్ల పై చేస్తున్న వేధింపులు నిత్య కృత్యంగా మారుతున్నాయి. తమ సమస్యలు పరిష్కరించుకోవాలన్న వాటికి సరైన మార్గం దొరకాలి అన్న ఇప్పటికీ ఆ కార్యాలయంలో వైసీపీకి జై కొట్టాల్సిందే అన్న విమర్శలు ఆ శాఖ ద్వారా వినిపిస్తున్నాయి. అంతెందుకు ఇక్కడ ఏ అధికారి వచ్చిన ఆ ఇద్దరు లీడర్ల చేతిలో కీలుబొమ్మగా మారాల్సిందే. ఆ ఇద్దరు మాటలు ఖాతరు చేస్తే వారికి వచ్చే జీతంతోనే సరిపుచ్చుకోవాల్సిందే తప్ప అమ్యమ్యాలు రాకపోగా అధికారులపైనే వేధింపులు తప్పవు అన్నది కూడా ఇక్కడ లేకపోలేదు. ఆ ఇద్దరి లీడర్ల మాటకు తలొగ్గి తమ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు డిప్యూటీ ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలు కూడా పెట్టకపోవడం ఆశ్చర్యానికి గురి చేయక తప్పదు. వీటిని బట్టి చూస్తే కూటమి ప్రభుత్వం పట్ల అధికారికి గాని ఆ లీడర్లకు గాని ఏ స్థాయిలో ద్వేష భావాలు ఉన్నాయో చెప్పకనే తెలుస్తోంది. కొందరు ఆయాలకు పదోన్నతి విషయంలో అన్ని అర్హతలు ఉన్న వారు వైసీపీ సానుభూతిపరులు కాకపోగా కూటమికి అనుకూలంగా ఉన్నారన్న దురుద్దేశంతో ఇప్పటికీ వారి పదోన్నతులు ఏళు గడుస్తున్న ముందుకు

మిగతా 2లో

# దొంగ చేతికే మళ్ళీ తాళాలు..!

- గతంలో పునః పరిశీలనకు పైసలు వసూలు చేసిన వారికే విధులు
- డిసిహెచ్ఎస్ పరిధిలో పునః పరిశీలన వ్యవహారం అత్యంత దౌర్భాగ్యం
- బహిరంగంగా డబ్బులు వసూలు చేస్తున్న సిబ్బందిని మళ్లీ నియమించడంపై తీవ్ర విమర్శలు




**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఉమ్మడి అనంతపురం జిల్లాలోని పెన్షన్ల పునః పరిశీలన కార్యక్రమాన్ని అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గత కొన్ని నెలల నుంచి నిర్వహిస్తున్నారు. అయితే ఈ అంశానికి సంబంధించి ఇఎన్టి విభాగానికి సంబంధించిన ఇద్దరు సిబ్బంది బహిరంగంగా డబ్బులు వసూలు చేసిన ఆడియో తీవ్ర కలకలం రేపింది. ఈ నేపథ్యంలో బాధితులు తమను వేలకు వేలు డిమాండ్ చేస్తున్నారంటూ నేటి దినపత్రిక సూర్యను ఆశ్రయించారు. ఈ అంశంపై అత్యంత పకడ్బందీగా పూర్తి వివరాలను సేకరించిన నేటి దినపత్రిక సూర్య వారు వ్యవహరించిన తీరుపై కథనాలను ప్రచురించింది. దీంతో జిల్లా కలెక్టర్ వారిపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసిన వైనం ఎదురైంది. అయితే వాటిని లెక్కచేయకుండా మరోసారి అనంతపురం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఈనెల 11వ తేదీ నుంచి నిర్వహించనున్న పునః పరిశీలన కార్యక్రమానికి మరోసారి గతంలో ఆరోపణలు ఎదుర్కొన్న సిబ్బందిని నియమించడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**ఆరోపణలు ఉన్న నియమించడంపై తీవ్ర ఆగ్రహం**

డి సి హెచ్ ఎస్ పరిధిలో గత రెండు నెలల క్రితం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నగర శివారులోని బుక్కరాయసముద్రం కు చెందిన ఓ వికలాంగుడి నుంచి పదివేలు అందిస్తే మీ పెన్షన్ కొనసాగించేలా చర్యలు చేపడతామని బాధితులు చేసిన ఫిర్యాదు మేరకు తగిన చర్యలు తీసుకోకుండా ఎలాంటి నిబంధనలను పాటించకుండా కేవలం తన ఇష్టానుసారంగా డిసిహెచ్ఎస్ మరోసారి సంబంధిత సిబ్బందిని నియమించడంపై తీవ్రమైన విమర్శలు వెళ్ళు వెతుతున్నాయి. ఈ సందర్భంగా వికలాంగుల సంఘం నాయకులు డిసిహెచ్ఎస్ తీరుపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఆరోపణలు ఉన్నవారికి తిరిగి ఇక్కడ

మిగతా 2లో

## బాలికపై అత్యాచారం చేసిన నిందితులు అరెస్ట్

8లో







## వాటర్ ప్లాంట్ ప్రారంభం



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో చిలమత్తూరు మండలం లోని టేకులోడు గ్రామ పంచాయతీలో ఉన్న ఆరుమాకులపల్లి, నల్లబొమ్మనపల్లి గ్రామం లో ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య చేతుల మీదుగా సోమవారం మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభించడం జరిగింది. గ్రామాల ప్రజలకు పరిశుద్ధ జలాలు అందించాలన్న ఎమ్మె ల్యే ఆశయమని, ఎమ్మెల్యే ఆశయాలకు అనుగుణంగా నేడు గ్రామంలో ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సరోజమ్మ, బయప్ప రెడ్డి, మండల కన్వీనర్ ఎగువింటి శ్రీనివాసులు, కో ఆర్డినేటర్ రంగారెడ్డి, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్, మాజీ సర్పంచులు లక్ష్మీ నరసింహులు, బాలాజీ, బేకరి గంగాధర్ అంజనప్ప, అశ్వర్థప్ప, నందీశ్, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తరిమెలలో ప్రధానమంత్రి సురక్ష మాతృ అభియాన్ కార్యక్రమం



శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల మండలం తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధాన మంత్రి సురక్ష మాతృ అభియాన్ కార్యక్రమం నిర్వహించి నట్లు తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 74 మంది గర్భిణీలకు వైద్య పరీక్షలు,రక్త పరీక్షలు నిర్వహించినట్లు తెలియజేశారు. ప్రతి గర్భిణీ మహిళ మూడో నెలలోనే వైద్య సిబ్బంది దగ్గర నమోదు చేయించుకుని టీటీ ఇంజక్షన్ వేయించుకొని, క్రమం తప్పకుండా ఉచితంగా వైద్య పరీక్షలు,రక్త పరీక్షలు, ఉచితంగా రెండుసార్లు స్కానింగ్ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు గర్భిణిలకు దాతలు కేఆర్ ఫౌండేషన్ కృష్ణారెడ్డి, కొటేశ్వర్ రెడ్డి,మారుతీ, హరి, చెన్నయ్య, కుమార్, రమేష్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శంకర్ నాయక్ ,పీహెచ్ ఏన్ గ్రేసీ లలిత, సూపర్వైజర్ నాగమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ తిప్పేస్వామి,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవిడర, ఆరోగ్య,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులకు న్యాయం చేయాలని వినతి



డి.హీరేహాళ్ మేజర్ న్యూస్: మండలంలో ని గోడిసెలపల్లి గ్రామం కుడ్లూరు పొలంలోని ప్రభుత్వ భూమి మిగులు భూములో గత 30 సంవత్సరాల నుంచి సాగు చేస్తూ జీవనం సాగిస్తున్న రైతాంగానికి న్యాయం చేయాలని తాసిల్దార్ ముని వేలుకు సోమవారం రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు ఎం. మల్లికార్జున వినతి అందించారు. అనంతరం మల్లికార్జున మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారినా మా విన్నపాన్ని పట్టించుకోని అధికారులు ఇప్పటికైనా మండల తాసిల్దారు , కళ్యాణదుర్గం ఆర్ డిఓ మా విన్నపాన్ని మాకు న్యాయం చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం గా కోరుతున్నాం అనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పెన్నంపల్లి శివన్న రైతులు గోవింద పాల్గొన్నారు.

## ప్రీమెట్రిక్ మైనారిటి బాలికల వసతి గృహంలో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

### – జిల్లా మైనారిటి సంక్షేమ శాఖ ఏడి జి.రామసుబ్బారెడ్డి

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : జిల్లా కేంద్రంలోని జీసెన్ నగర్‌లో ఉన్న ప్రీ మెట్రిక్ బాలికల వసతి గృహంలో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6వ తరగతి నుండి 10వ తరగతి తరగతి బాలికల ప్రవేశాల కోసం ధరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటి సంక్షేమ శాఖ ఏడి జి.రామసుబ్బారెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధరఖాస్తు చేసుకునేందుకు మైనారిటికి చెందిన ముస్లింలు, క్రైస్తవులు, సిక్కులు, పారశీకులు, బౌద్ధ మతానికి చెందిన బాలికలుఅర్హులన్నారు. వసతి గృహంలో 100 సీట్లకు అవకాశం ఉందని, తెలిపారు. వసతి గృహంలో 87శాతం సీట్లు మైనారిటిలకు, బీసీ,ఎస్సీ,ఎస్టీ విద్యార్థులకు 10శాతం, వికలాంగులకు 3శాతం సీట్లు కేటాయించనున్నట్లు ఆయన తెలిపారు. మరిన్ని వివరాల కోసం సెల్ నెం. 9703942423కు సంప్రదించాలని ఏడి తెలిపారు.

## బెట్టింగ్ యాప్‌లను నిషేదించాలి - ఏఐవైఎఫ్



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఐపీఎల్ యువతను బలి చేస్తున్న బెట్టింగ్ యాప్‌ల ను అరికట్టాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జి.సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఐపీఎల్ పేరుతో బెట్టింగ్ యాప్ ల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలామంది విద్యార్థులు యువకులు బెట్టింగ్ ఆడి అప్పులు తీసుకొని, కట్టలేక ఆత్మహత్యలు పాలవుతున్నారన్నారు . యువతను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం జోక్యం చేసుకోవాలనీ. లేకపోతే ఏఐవైఎఫ్ యువతతో కలిసి ఉద్యమాన్ని ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ధనుంజయ, నగర అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్, శ్రీనివాస్ నగర సహాయ కార్యదర్శి సురేంద్ర, కన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ పాలనలో లా అండ్ ఆర్డర్ నిర్వీర్యం

**– మహిళల పై అత్యాచారాలు, హత్యలు నియంత్రించడంలో పోలీసులు వైఫల్యం**

**– పోలీసుల నిర్లక్ష్యంతోనే ఇంటర్ విద్యార్థిని తన్మయి హత్య – వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: కూటం ప్రభుత్వ ఏడాది పాలనలో లా అండ్ ఆర్డర్ నిర్వీర్యమైందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు వెంకటరామిరెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా... నిత్యం ఏదో ఒకచోట... మహిళలు, బాలికలు, యువతులపై అత్యాచారాలు, హత్యలు పెరిగిపోతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన వైసీపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు. సత్య సాయి జిల్లాలో హిందూపురంలో కుటుంబ సభ్యుల సమక్షంలో గ్యాంగ్ రేప్ జరగగా, ఇటీవల రామగిరి మండలం లో తొమ్మిదవ తరగతి దళిత బాలికపై సామూహిక అత్యాచారం జరిగిందని, ఈ ఘటనలు మరవక ముందే అనంతపురంలోని రామకృష్ణ కాలనీకి చెందిన ఇంటర్ విద్యార్థిని తన్మయి ఈ నెల 3న అదృశమై 7న విద్యార్థినిపై శవమై కనిపించిందన్నారు. బాధిత కుటుంబ సభ్యులు ముందే పోలీస్ స్టేషన్ కి వెళ్లి ఫిర్యాదు చేసిన.... పోలీసులు నిర్లక్ష్యం వల్లనే విద్యార్థిని హత్య జరిగిందన్నారు. కూటమి ఏడాది పాలనలో 188 మంది పై అత్యాచారాలు, 15 మందిని హత్య చేశారని ధ్వజమెత్తారు. జిల్లాలో లాండర్ పరిస్థితిలు అదుపు తప్పాయని, జిల్లాలో ఎస్పీ ,డీఎస్పీలు చెబితే కిందిస్థాయి పోలీసులు వినే స్థాయిలో లేరని, నియోజకవర్గాలలో టిడిపి ముఖ్య నాయకులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు చెబితే పని చేసే పరిస్థితులు ఉన్నాయన్నారు.



అర్ధరాత్రి వరకు పోలీస్ స్టేషన్లో పంచాయతీ చేయడానికి పోలీసులు పరిమితమవుతున్నారని విమర్శించారు. గతంలో వైయస్ జగన్ తీసుకొచ్చిన దిశా యాప్, దిశ పోలీస్ స్టేషన్లను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని, దీనివల్ల బాలికలపై అఘాయిత్యాలకు పాల్పడే వారికి భయం లేకుండా పోయిందన్నారు. గత ఎన్నికల సమయంలో మహిళల మిస్సింగ్ పై మాట్లాడిన పవన్ కళ్యాణ్... అధికారంలోకి వచ్చాక ఎన్ని కేసులు చేదించారని ప్రశ్నించారు. టిడిపి మీటింగ్ కు రాలేదని ఉద్యోగులపై దూషణలు చేసినా, వైసిపి కార్పొరేటర్ కుమారుడు పై దాడి చేసిన పోలీసులు ఎలాంటి చర్యలు లేదన్నారు. ముఖ్యంగా అనంతలో శాంతి భద్రతలు దిగజారుతున్నాయని, లోపలికి, నగరంలో పిచ్చలవిడిగా మొక్క, లాడ్జిలో పేకాట క్లబ్బుగా మారిపోయాయని, వీటిని అరికట్టడంలో చర్యలు శూన్యమని ఆయన విమర్శించారు. సమావేశంలో వైసిపి జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ సేవలో ధర్మవరం ఐసిడిఎస్.!

మొదటి పేజీ తరువాయి

కదలకపోగా అటకిక్కాయన్న విమర్శలు కార్యాలయ వర్గాల ద్వారా తెలుస్తోంది.

**కార్యాలయంలో సీఎం ఫోటో ఏర్పాటులో అలసత్వం..**

ధర్మవరం ఐసిడిఎస్ కార్యాలయంలో కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రస్తుత సీఎం ఉప సీఎం ఫోటోలు ఏర్పాటులో పూర్తిగా అలసత్వం వహించినట్లు కొందరు అంగన్వాడి వర్కర్లే పేర్కొనడం గమనార్హం. 2024 జూన్లో కూటమి ప్రభుత్వము ఏర్పడగా 2025 ఫిబ్రవరి 20వ తేదీ వరకు కూడా తమ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఫోటోలు ఏర్పాటు చేయలేదంటే ఎన్డీఏ కూటమి పట్ల ఏ స్థాయిలో విషం కక్కుతున్నారో ఈ ఫోటో ఏర్పాటుతోనే తెలుస్తోంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో ఫోటోలు ఏర్పాటు చేయకపోవడంపై కథనాలు రావడంతో అప్పటికి గాని స్పందించడం లేదన్న విమర్శలు లేకపోలేదు.

**కూటమి అయితేనే ఐ డోంట్ కేర్.....**

కూటమి ప్రభుత్వం అయితేనేం ఐ డోంట్ కేర్ అంటూ ఈ అధికారిని తనకు అనుంగా మిత్రుల వద్ద తమ కర్కసత్వాన్ని వెలబుచ్చుతున్నట్లు విశ్వసనీయ సమాచారం. ప్రభుత్వ మారిన వైసీపీతో అంటగాగిన ఆ అధికారినిలో ఇంకా మార్పు రాకపోవడం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. మామూలు ఇస్తే పదోన్నతులే కాదు ఎంత కష్టమైన సమస్యనైనా పరిష్కరించే అధికారిని కూటమి సానుభూతిపరులంటేనే అగ్గిమీద గుగ్గిలమవుతుందన్న అపవాదును మూటగట్టుకున్నారనీ కూటమి నాయకులు వ్యక్తం చేస్తున్నారు. కొందరు ఆయాల పదోన్నతికి అన్ని అర్హతలు ఉన్న ఇప్పటికీ కూటమి ప్రభుత్వానికి సానుభూతిపరులన్న ఒకే ఒక్క కారణంతో వారి పదోన్నతికి మోకాలొడ్డు తున్నారు అన్న విమర్శలు ధర్మవరం ఐసిడిఎస్



కార్యాలయంలో లేకపోలేదు . గత ప్రభుత్వం నుంచి ఏ అధికారిని వచ్చిన ఆ ఇద్దరు లీడర్ల చేతిలో కీలుబొమ్మగా మారుతూ అప్పటి ప్రభుత్వంలో టిడిపి పైన, ఇప్పుడు కూటమి ప్రభుత్వం పైన విషం చిమ్ముతున్నారన్న విమర్శలు సర్వత్ర వెల్లువెత్తతున్నాయి.

**అక్రమ వసూళ్లకు ప్రతి సెక్టార్కు మరో ఇద్దరు ఏర్పాటు...**

ధర్మవరం ఐసిడిఎస్ కార్యాలయంలో అక్రమ వసూళ్లకు ప్రతి సెక్టార్ నుంచి పెద్ద లీడర్ల నుంచి మరో ఇద్దరు వ్యక్తులు ఎంపిక చేసి వారి నుంచి వివిధ రూపాల్లో అక్రమ వసూళ్లకు వడిగడుతున్నారన్నది బహిరంగ రహస్యమే. ఒక్కో సెక్టార్కు 25 నుంచి 27 సెంటర్లు ఉంటాయి ఇలా పెద్ద లీడర్లు ఇద్దరు చొప్పున తనకు అనుకూలంగా ఉండే వ్యక్తులను ఏర్పాటు చేసుకొని వారి నుంచి తమ చేతికి మట్టి అంటకుండా వసూళ్ల పర్వానికి దిగుతున్నట్లు సమాచారం. కూరగాయల బిల్లులు అద్దె భవనాలు సెక్టర్ మీటింగులు, సెంటర్లో అవగాహన సదస్సులకు వచ్చే మొత్తాల్లో పర్సెంటేజీ ప్రకారం వసూలు చేసి పెద్ద లీడర్ల ద్వారా ఆ మొత్తం అధికారులకు చేరుతుందనేది ఆ శాఖ ద్వారా తెలుస్తోంది.

## దొంగ చేతికే మళ్ళీ తాళాలు..!

మొదటి పేజీ తరువాయి



పునః పరిశీలన కార్యక్రమానికి నియమించడంపై వారు తీవ్ర ఆసనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశంలో జిల్లా కలెక్టర్ ను కలిసి తాము ఫిర్యాదు చేస్తామని వారు హెచ్చరిస్తున్నారు. పేద వికలాంగులకు సైతం పైసలు డిమాండ్ చేసి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన సదరు ఉన్నతాధికారి ఇలా లోపాభూయిష్టమైన వ్యవహారంతో తిరిగి వారిని నియమించడంపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా తగిన చొరవతో నియమించిన వారిని వెనక్కి పంపాలని కోరుతున్నారు.

## సంపూర్ణ ఆరోగ్యం యోగతోనే సాధ్యం మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : ప్రజల్లో చైతన్య కలిగించేందుకు యోగా ర్యాలీ ప్రతి ఒక్కరి ఆరోగ్యం మెరుగు పడాలంటే నిత్యం యోగా చేయాలని సంపూర్ణ ఆరోగ్యం యోగా తోనే సాధ్యమని మున్సిపల్ చైర్పర్సన్ డి ఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. యోగాంధ్రా మాసోఉత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక పాండురంగ నగర్ నందు వివేకానంద యోగా థరఫీ ఆధ్వర్యం లో యోగాసనాలు ర్యాలీ నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులు వివేకానంద యోగా తరిఫీ నిర్వాహకులు బద్రీనాథ్ రమేష్ మహేంద్ర లక్ష్మీనారాయణ పిడి లోకనాథ్ పాల్గొన్నారు.

## గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గర్భస్థ లింగ నిర్ధారణన పరీక్షలు చట్టరీత్యా నేరమని, ఆడ, మగ ఇద్దరూ సమానమన్న భావన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ నాయక్ తెలిపారు. సోమవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆధ్వర్యంలో గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్ ఎండి షఫీ మాట్లాడుతూ కొంతమంది గర్భస్థ లింగ నిర్ధారణ కోసం స్కానింగ్ నిర్వహించి, కడుపులో ఉన్నది ఆడ శిశువు అని నిర్ధారణ చేసుకొని భ్రూణాహత్యలకు పాల్పడుతున్నారని, ఇది చట్ట వ్యతిరేకమైన చర్య అని గుర్తు చేశారు. ఇలాంటివి ప్రోత్సహించినా, నిర్వహించినా అలాంటి వారికి శిక్షతోపాటు జరిమానా తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శేఖర్, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## షైనింగ్ స్టార్స్ అవార్డ్ అందుకున్న శ్రీనివాస విద్యానికేతన్ విద్యార్థులు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో నిర్వహించిన షైనింగ్ స్టార్స్ అవార్డ్ 2025 కార్యక్రమంలో భాగంగా జిల్లా నుంచి ఎంపికైన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఎమ్మెల్యే పరిటాల సునీత జిల్లా విద్యాశాఖ అధికారి ఎం ప్రసాద్ బాబు మరియు ఇతర అధికారుల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులను ప్రశంసా పత్రాలను సోమవారం అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో భాగంగా బెలుగుప్ప మండల కేంద్రంలో గల శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాల నందు పదవ తరగతి చదివిన పాఠశాల విద్యార్థులు వై లావణ్య మరియు కె.బి పునీత్ కుమార్ నాయక్ లు విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డు కు అర్హత సాధించడం జరిగినది. ఈ విద్యార్థులకు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా అవార్డు మరియు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విద్యార్థులకు అవార్డు లను అందజేసి వారిని అభినందించడం జరిగినది. ఈ అవార్డు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ వేముల శ్రీనివాసులు మరియు అధ్యాపక బృందం పాఠశాల తరఫున ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగినది.

## సమతుల ఆహారంతోనే బాలింతల ఆరోగ్యం సురక్షితం

**పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గర్భవతులు, బాలింతలు సమతుల్య ఆహారాన్ని తీసుకుంటే వారిలో వ్యాధి నిరోధక శక్తి పెరిగి తల్లి బిడ్డ సురక్షితంగా ఉంటారని ఆరోగ్య విద్యా బోధకులు యు వెంకటరమణ తెలిపారు. మండల పరిధిలోని పెద్ద కౌకుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం వైద్యాధికారులు డాక్టర్ పివి అనికేత్, డాక్టర్ లక్ష్మీ చందన ఆధ్వర్యంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. .గర్భవతులు, బాలింతలు అంగన్వాడీ కేంద్రంలో ఉచితంగా లభించే అత్యంత పోషక విలువలు కలిగిన ఉడికించిన కోడిగుడ్డు, చిక్కీలు, ఎండు ఖర్జూరాలు, పాలు ఇతర ఆహార పదార్థాలను తప్పనిసరిగా తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ అరుణ కుమారి, ఆరోగ్య విస్తరణ అధికారి గోవిందు, హెల్త్ సూపర్వైజర్లు చౌడప్ప, నాగరత్న, ఏఎన్ఎంలు నాగమ్మ, చంద్రకళ, నీలావతి, ల్యాబ్ టెక్నీషియన్ భవాని, ఫార్మాసిస్ట్ హరిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాల ప్రవేశాలు వద్దు.. ప్రభుత్వ పాఠశాలలే ముద్దు

**ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశులు**



**వజ్రకరూర్, మేజర్ న్యూస్ :** ప్రవేట్ పాఠశాలల ప్రవేశాలు వద్దు, ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అని చాబాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశులు, ఉపాధ్యాయులు రాజేష్ విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. మండల విద్యాశాఖ అధికారులు చాపరి ఎర్రి స్వామి, తిమ్మప్ప ఆదేశాల మేరకు సోమవారం చాబాల గ్రామంలో ఉపాధ్యాయులు ప్రభుత్వ బడుల ప్రవేశాలపై విస్తృత అవగాహన కల్పించారు. గ్రామంలో ప్రతి ఇంటిని సందర్శించి కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ఆంగ్ల మాధ్యమ బోధన అందుబాటులో ఉందని గుర్తు చేశారు. పాఠ్యాంశాల బోధనకు అవసరమైన 7 మంది ఉపాధ్యాయులు ఉన్నారని, విద్యార్థులకు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు అవకాశం ఉందని చెప్పారు. ఆంగ్ల మాధ్యమం పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించి డబ్బులు వృధా చేసుకోవద్దని తెలిపారు. తల్లిదండ్రులు బాగా ఆలోచించి ప్రవేట్ ఆంగ్ల మాధ్యమం పాఠశాలల్లో బోధన, ప్రభుత్వ బడుల్లో నేర్పించే చదువుపై ఉన్న తేడాను గమనించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని సాయంత్రం 4గంటల నుంచి 6 వరకు ఇంటింటి అవగాహన కల్పించడంతో గ్రామస్తుల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించినట్లు ప్రధానోపాధ్యాయులు బి వెంకటేశులు తెలిపారు.

# ఆపద్భాంధవ ట్రస్ట్‌కు ప్రాణదాత సేవా పురస్కారం

**పురస్కారం అందుకున్న ఆపద్బాంధవ వ్యవస్థాపకులు వేల్పుల మురళి**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** గర్భవతులతో పాటు జిల్లా వ్యాప్తంగా ఎంతోమంది బాధితులకు స్వయంగా రక్తదానం చేస్తూ చేయిస్తూ, మరెన్నో సామాజిక సేవలు అందిస్తూ ఆపద్బాంధవ ట్రస్ట్ స్వచ్ఛంద సేవా సంస్థను నిర్విఘ్నంగా ముందుకు నడిపించడం గర్వకారణమని మానవతా సంస్థ వ్యవస్థాపకులు, జిల్లా రక్తదాన ఉద్యమకర్త తిరుమల అమర్నాథ్ రెడ్డి కొనియాడారు. సోమవారం అనంతపురం కేంద్రంగా జూన్ 14 ప్రపంచ రక్త దాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందస్తుగా ప్రాణదాత సేవా పురస్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్వచ్ఛంద సేవా సంస్థలు ఫ్రెండ్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ, ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్, సహృదయ సేవా సమితి సంయుక్తంగా ప్రాణదాత సేవా పురస్కారం 2025 నిర్వహించారు. ఇందులో భాగంగా ఉరవకొండకు చెందిన ఆపద్బాంధవ ట్రస్ట్ కు ప్రాణదాత సేవా పురస్కారం 2925ను ట్రస్ట్ వ్యవస్థాపకులు వేల్పుల మురళికి ప్రధానం చేశారు. జిల్లా రక్తదాన ఉద్యమకర్త తిరుమల అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ఆపద్బాంధవ ట్రస్ట్ వారు రక్తదాన సేవలో ఎంతో కీలకంగా వ్యవహరిస్తున్నారని గుర్తు చేశారు. ట్రస్ట్ వ్యవస్థాపకులు వేల్పుల మురళి, సభ్యులు స్వయంగా రక్తదానం చేస్తూ ఎంతోమంది బాధితుల పాలిట ప్రాణదాతలుగా అందరి మన్ననలు పొందుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలు స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బెలుగుప్ప గ్రామంలో యోగాంధ్ర ర్యాలీ

**యోగాతోనే ఒత్తిడికి ఉపశమనం**

**ర్యాలీలో పాల్గొన్న అధికారులు, టిడిపి నాయకులు**




**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నెల రోజుల పాటు మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర కార్యక్రమంను రాష్ట్ర మొత్తం ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బెలుగుప్ప గ్రామంలో అధికారులు, నాయకులు కలిసి యోగాంధ్ర కార్యక్రమం, ర్యాలీ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంపీడీవో లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. యోగాంధ్ర ర్యాలీ ఎమ్మార్సీ కార్యాలయం నుండి యూనియన్ బ్యాంక్ కూడలి వరకు నిర్వహించారు. ఈ ర్యాలీలో తహసిల్దార్ అనిల్ కుమార్, డాక్టర్ కార్తీక్ రెడ్డి, ఏవో పృథ్వీ సాగర్, ఎంపీపీ పెద్దన్న, టిడిపి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, పెద్ద తిప్పయ్య, మండల కన్వీనర్ ప్రసాద్ పాల్గొని అనంతరం మాట్లాడుతూ యోగ ఒత్తిడి ఉపసమనమునకు ఉపయోగపడుతుందని, భారతదేశ వారసత్వ సంపద యోగా అని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రపంచంలోని 175 దేశాలు అత్యంత ఘనంగా ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోబోతుందని, దీనికి ముందస్తుగా మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు యోగేంద్ర కార్యక్రమం ద్వారా విస్తృతమైన అవగాహనను ప్రజలందరికీ, పల్లె గ్రామాలకు కూడా విస్తరించి యోగతో ఆరోగ్యాన్ని కాపాడుకునేలా చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎం సురేఖ పంచాయతీ కార్యదర్శి శివరంజని, పోలీస్ సిబ్బంది, మండల పరిషత్ సిబ్బంది, తహసిల్దార్ సిబ్బంది, వెలుగు సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది, యోగ మాస్టర్ ట్రైనర్లు, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్, ఎం ఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎం లు, ఆశావర్కర్ల, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇరువర్గాల ఘర్షణ..

**నలుగురికి గాయాలు**

**గుత్తి, మేజర్ న్యూస్ :** మండలంలో శ్రీపురం గ్రామంలో ఆదివారం రాత్రి ఇరువురి మధ్య జరిగిన ఘర్షణలో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. గ్రామంలో రస్తా విషయంలో రంగస్వామి, లింగమయ్య, శివ మరో వర్గానికి చెందిన మల్లయ్య, రామకృష్ణ, రాము, ప్రభాకర్ మధ్య చిన్నపాటి తగాదా పెద్దగా మారి ఇరువర్గాల మధ్య ఘర్షణకు తావు తీసింది. ఇరువురు కట్టేలు పైపులతో దాడులు చేసుకోవడంతో రమాదేవి, రంగస్వామి, మరో వర్గానికి చెందిన ప్రభాకర్, రాము గాయపడ్డారు. గాయపడిన వారు అనంతపురం అసుపత్రి లో చికిత్స పోందుతున్నట్లు తెలిపారు. ఈ సంఘటనపై గుత్తి సిఐ వేంకటేశ్వర్లు ఇరువురు కేసు నమోదు చేసి విచారిస్తున్నారు.

## తహశీల్దార్‌ను కలిసిన సర్పంచ్

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలానికి కొత్తగా తహసిల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన బి అనిల్ కుమార్ ను నక్కలపల్లి గ్రామ సర్పంచ్ రామిరెడ్డి సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి అనంతరం శాలువాతో సన్మానించారు.



## యోగాతోనే ఒత్తిడికి ఉపశమనం

**- ఎంపీడీవో రవి ప్రసాద్**




**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** యోగా సాధనతో ఒత్తిడి ఉపశ మనం అవుతుందని, యోగా పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఉరవకొండ ఎంపీడీవో రవి ప్రసాద్ తెలిపారు సోమవారం పట్టణంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని ఉరవకొండ సర్పంచ్ మీనుగ లలిత, మండల విస్తరణ అధికారి సతీష్ కుమార్ తో కలిసి ఎంపీడీవో రవి ప్రసాద్ నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయం నుంచి మండల పరిషత్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. స్థానిక గడియార స్తంభం వద్ద మండల పరిషత్, గ్రామపంచాయతీ, ఐసిడిఎస్ సిబ్బంది ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించి, యోగా పట్ల అవగాహన కల్పించారు. ఎంపీడీవో రవి ప్రసాద్ మాట్లాడుతూ మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిత్యం యోగా అలవరుచుకుంటే ఎలాంటి ఒత్తిడి లేకుండా సంపూర్ణమైన ఆరోగ్యాన్ని కలిగి ఉంటారని గుర్తు చేశారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకుంటున్నట్లు తెలిపారు. విశాఖ కేంద్రంగా జూన్ 21లో జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో శంకర్, సీనియర్, జూనియర్ సహాయకులు కృష్ణానాయక్, జావేద్, ఐసిడిఎస్ సూపర్వైజర్లు రబియా, విజయ కుమారి, రాజమ్మ, ఉపాధి ఏపీవో విమల, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ ప్రకాష్ గౌడ్, మండల పరిషత్, ఉపాధి సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఎస్ వైవిఎన్ విద్యార్థులకు షైనింగ్ స్టార్‌లో చోటు



చిలమత్తూరు, మేజర్ న్యూస్ : పదో తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచి అత్యధిక మార్కులు పొందిన చిలమత్తూరు ఎస్ ఎస్ వై వి ఎన్ పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం నిర్వహించిన షైనింగ్ స్టార్ కార్యక్రమంలో చోటు దక్కింది. జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో సోమవారం కొత్త చెరువు లో నిర్వహించిన షైనింగ్ స్టార్ కార్యక్రమంలో విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహకాలను అందజేశారు. 2025 సంవత్సరం పదో తరగతి పరీక్ష ఫలితాల్లో ఎస్ ఎస్ వై వి ఎన్ పాఠశాల నుంచి రక్షిత రెడ్డి (589), హర్షిత రెడ్డి ( 585), నందిని ( 376) ఉత్తమ మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ప్రోత్సహించాలని ఉద్దేశంతో జిల్లా విద్యాశాఖ వినూత్నంగా చేపట్టిన షైనింగ్ స్టార్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసింది. ఈ కార్యక్రమానికి పాఠశాల తరఫున పై విద్యార్థులు ముగ్గురు ఎంపికయ్యారు. దాంతో వారిని విద్యా శాఖ అధికారులు అభినందిస్తూ ఒక్కొక్క విద్యార్థికి రూ. 20వేల రూపాయలు ప్రోత్సాహకరంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ ఎస్ వై వి ఎన్ పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల లో ప్రతిభావంతులైన విద్యార్థులను తయారు చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. మంచి మార్కులతో ఉత్తీర్ణులై పాఠశాలకు వారి తల్లిదండ్రులకు మంచి పేరును తీసుకువచ్చిన ప్రతి విద్యార్థికి అభినందనలు తెలిపారు.

## యోగాతో మానసిక ప్రశాంతత

### - డిపివో నాగరాజు నాయుడు



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : యోగాను క్రమం తప్పకుండా చేయడం ద్వారా మానసిక ప్రశాంత, మంచి ఆరోగ్యం పొందవచ్చునని డిపివో నాగరాజు నాయుడు ప్రజలకు తెలియజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు యోగా అవగాహన ర్యాలీని సోమవారం అనంతపురము రూరల్ మండలం రాచానుపల్లి గ్రామ పంచాయతీలో పంచాయితీ కార్యదర్శి మహమ్మద్ రఫి ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఖ్య అతిథులుగా డిపివో నాగరాజు నాయుడు,నియోజకవర్గ ప్రత్యేక అధికారి రామ్మోహన్, ఎంపీడీవో పి.దివాకర్ హాజరయ్యారు. తొలుత గ్రామంలో సచివాలయ ఉద్యోగులు, ఆర్మీ శిక్షణ పొందుతున్న యువత ప్లకార్డులను చేతపట్టుకుని ర్యాలీ తిరుగుతూ ఇంటింటికి వెళ్లి యోగా పై ప్రజలకు అవగాహన కల్పించారు. యోగా చేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను వివరించారు. అనంతరం ముగింపు సభలో డిపివో నాగరాజు నాయుడు మాట్లాడుతూ ప్రజలందరు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతోనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యోగాను దేశ, మండల, జిల్లా, మండల, గ్రామస్థాయి వరకు ఇంత పెద్ద ఎత్తున అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండ ఆంజినేయులు, ఎంపిటిసి కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ వరలక్ష్మి, టిడిపి మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ, టిడిపి నాయకులు మంజునాథ్, బుల్లెట్ రఫి, అల్లీపీరా, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## అధికారుల ఆదేశాలకు కట్టుబడి పనిచేస్తా - ఈఓ

### - ఆలయ అభివృద్ధికే టికెట్లు విక్రయాలు

### - టికెట్ల విక్రయాల్లో అపోహలు మానండి

గుత్తి, మేజర్ న్యూస్ : దేవాదాయశాఖ ఉన్నతాధికారుల అదేశాలతోనే కట్టుబడి పని చేస్తున్నామని తొండపాడు బొలికొండ మాణిక్య రంగనాథ స్వామి ఇంచార్జ్ ఈఓ రామాంజినేయులు తెలిపారు. మండలంలోని శ్రీ బొలికొండ మాణిక్య రంగనాథ స్వామి అలయ ఆవరణలో సోమవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జ్ ఈఓ రామాంజినేయలు మాట్లాడుతూ జిల్లాలోనే ప్రసిద్ధి గాంచిన పుణ్యక్షేత్రం బొలికొండ, మాణిక్య రంగనాథ స్వామి అలయ అభివృద్ధి లో భాగంగానే అలయంలో దర్శనం అకుపూజ తదితర వాటికి సంబంధించి టిక్కెట్లు విక్రయాలు చేయాలని ఆధికారులు అదేశాలు జారి చేశారన్నారు. వాటికి కట్టుబడి టిక్కెట్లు విక్రయాలు చేస్తున్నామన్నారు. వీటిలో ఎటువంటి అవినీతి జరగలేదన్నారు. టికేట్లు విక్రయాల్లో వచ్చిన ఆదాయం అలయ అభివృద్ధి కి చెందుతున్నారు. లేనిపోని ఆరోపణలు చేసి అభివృద్ధి కి అడ్డుపడటం సాబబు కాదన్నారు. అంతేకాకుండా టికేట్లు విక్రయాలు చేయాలని 2019లో అదేశాల ఉన్నాయన్నారు. కాగా కొన్ని అనివార్య కారణాల వల్ల జరగలేదని 2025 బ్రహ్మోత్సవాలు ముందు దేవాదాయ శాఖ ఆధికారి యస్ యస్ చంద్రశేఖర్ అజాద్ తొండపాడు రంగానాథ స్వామి అలయం తనిఖీ చేశారు. ఆ సమయంలో అయన కూడా టిక్కెట్లు విక్రయాలు చేయాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. అలయం పారిశుద్ధ్య కార్మికుడు వాచ్ మెన్ నియమించేందుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అలయ సిబ్బంది రామకృష్ణ, బాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# 2డీ ఎకో పని దినాలు పెంచండి..

## రోగుల తీవ్ర అవస్థలు - చోద్యం చూస్తున్న ఉన్నతాధికారులు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్** : నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న 2డి ఎకో పని దినాలను పెంచాలని రోగులు వారి బంధువులు కోరుతున్నారు. వారంలో మూడు రోజులు మాత్రమే వాటి పని దినాలు ఉండడంతో ఆసుపత్రికి వచ్చే రోగుల తాకిడి గణనీయమైన సంఖ్యలో ఉంటుంది. రోగుల అవసరాలను బట్టి ఎప్పటికప్పుడు మార్పులు చేయాల్సిన అధికార యంత్రాంగం తమ మొద్దు నిద్ర మాత్రం వీడడం లేదు. కేవలం తమ కార్యాలయాలను అందంగా తీర్చిదిద్దుకోవడం ఆసుపత్రి పరిధిలో జరిగే చిన్నపాటి కార్యక్రమాలను భాజా భజంత్రీలతో ముస్తాబు చేసుకున తమ కార్యకలాపాలను కొనసాగిస్తూ ఆసుపత్రి వ్యవహారాన్ని పూర్తిగా గాలికి వదిలేసారని తీవ్రమైన విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో 2 డీ ఎకో కోసం రోజువారీగా ఇటు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వచ్చే గోపి రోగులతో పాటుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయా వార్డులకు చెందిన రోగులు కేవలం వారానికి మూడు రోజులు మాత్రమే పని దినాలు ఉండడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. కనీసం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వస్తున్న రోగుల సంఖ్య ఏమిటి వారు ఎంతమంది ఏ ఏ వ్యాధుల కోసం అవస్థలు పడుతున్నారు వాటి పరిష్కార మార్గాలను



ఎప్పటికప్పుడు చూపించాల్సిన అధికార యంత్రాంగం కేవలం తమ దర్పాన్ మాత్రమే చూపించే వ్యవహారం తప్ప ఆసుపత్రి అభివృద్ధిని పూర్తిగా గాలికి వదిలేసారని తీవ్రంగా విమర్శిస్తున్నారు. ఆసుపత్రి పరిధిలో ఆసుపత్రికి వస్తున్న రోగుల తాకిడి రోజురోజుకు గణనీయంగా పెరుగుతున్న సంబంధిత ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధుల వద్ద తప్పుడు ధ్రువీకరణ చేస్తూ వారిని తప్పుదోవ పట్టించడంలో వీరు సిద్ధహస్తులుగా మారారని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికార యంత్రాంగం తగిన చొరవ చూపి ఆసుపత్రిలో తగిన సౌకర్యాలను కల్పించాలని కోరుతున్నారు.

# మహిళా సమాజానికి జగన్, భారతీలు క్షమాపణ చెప్పాలి

## - ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, మేజర్ న్యూస్ : సాక్షి మీడియాలో మహిళలను వైశ్యులు గా చిత్రీకరించడం దారుణమని, ఇందుకు మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, భారతీ లు బాధ్యత వహిస్తూ మహిళలకు క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఎమ్మెల్యే స్వగృహం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావే శంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పాలనలో చట్ట సభల్లోనూ, బయట మహిళలను అవమానపరిచారని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు ఆగ్రహించి రోడ్డుపైకి వచ్చి ధర్నాలు చేస్తున్నారని అయినా కూడా వారిలో మార్పు రాలేదన్నారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం మళ్లీ అధికారంలోకి వస్తాం, జగన్ 2.0 చూస్తారు అని చెబుతున్నారని, అసలు 2.0 ఛాన్స్ లేదని, ఆయన ఆలోచనల్లో నేటికీ మార్పు రాలేదన్నారు. విచక్షణ మరచి మహిళలను వైశ్య లు అంటూ వ్యాఖ్యలు చేసిన సాక్షి మీడియా, జగన్మోహన్ రెడ్డి , భారతీ లు క్షమాపణలు చెప్పాల్సిందే నన్నారు. ఐదేళ్లు సీఎం గా పని చేసిన వ్యక్తి ఇలా మహిళలను గౌరవ పరిచేలా మాట్లాడడం సిగ్గు చేటు అన్నారు.



**12న విజయోత్సవ ర్యాలీ**


రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి సంవత్సరం పూర్తి చేసుకున్న శుభ సందర్భంగా ఈ నెల 12న కదిరిలో విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. ఈ ర్యాలీ 12న పట్టణ సమీపంలోని పివిఆర్ ఫంక్షన్ హాల్ నుండి, వేమా రెడ్డి కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహం వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. ర్యాలీలో బిజెపి, జనసేన నాయకులు పాల్గొనాలని ఎమ్మెల్యే కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా కూటమి నాయకులు, కార్యకర్తలు ,పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపు నిచ్చారు.

# అసలెవ్వరు.. నకలీలెవ్వరు..!?

**మొదటి పేజీ తరువాయి**

హూ ఈజ్ ద బ్లాక్ షీప్ అన్న విషయం విద్యాశాఖ అధికారులకు బాగా తెలుసు అన్న విషయం అందరికీ తెలిసిందే. అయినప్ప టికీ తప్పించుకుని ధోరణి మంచిది కాదు అన్న విషయం తెలుసుకోకపోతే ఎలా..? మొన్నటి రోజున జిల్లాలో కొన్ని ప్రైవేట్ పాఠశాలలు సరైన గుర్తింపు లేకుండానే కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఇటువంటి పాఠశాలల్లో పిల్లలను చేర్పించడం వల్ల భవిష్యత్తులో వారికి అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. విద్య ప్రమాణాలు భద్రత ప్రభుత్వ నిబంధనల అమలు వంటి విషయాల్లో గుర్తింపు లేని పాఠశాలలు రాజీ పడవచ్చు. కాబట్టి మీ పిల్లలను పాఠశాలల్లో చేర్పించే ముందు ఆ పాఠశాలలకు ప్రభుత్వ గుర్తింపు ఉందో లేదో సరిచూసుకోవడం అత్యవసరం. ప్రభుత్వ అనుమతి, గుర్తింపులేని ప్రైవేట్ పాఠశాలల్లో మీ పిల్లలను చేర్పించిన యెడల జిల్లా విద్యాశాఖ వారు ఎటువంటి బాధ్యత వహించారని తెలియజేస్తున్నాం. మీ పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం ఈ విషయాన్ని దయచేసి పరిగణలోకి తీసుకోవాలని మనవి. ప్రభుత్వ గుర్తింపు లేకుండా కార్యకలాపాలు నిర్వహిస్తున్న ప్రైవేటు యాజమాన్యాలపై శాఖా పరమైన చర్యలు గైకొనబడతాయని జిల్లా విద్యాశాఖ అధికారి సంతకంతో వెలువడిన ప్రకటన సారాంశం ఏమిటి..? పాఠశాలలకు గుర్తింపు ఉందా లేదా తల్లిదండ్రులు ఏ విధంగా వాకబ్ చేయాలి. గుర్తింపు లేకుండానే ఏ ధైర్యంతో పాఠశాలలు నిర్వహిస్తున్నారు. అసలు జిల్లాలో ఎన్ని పాఠశాలలకు గుర్తింపు ఉంది..? ఒక పాఠశాల గుర్తింపు పొంది ఎన్ని బ్రాంచ్లు కార్పొరేట్ విద్యాసంస్థలు నిర్వహిస్తున్నాయి..? విద్య హక్కు చట్టాన్ని ఎన్ని పాఠశాలలు అమలు చేస్తున్నాయి.. వంటి అనేక ప్రశ్నలకు చిత్తశుద్ధి కలిగిన విద్యాశాఖ అధికారులు స్పెషల్ డ్రైవ్ తో సమాధానాలు చెప్ప వచ్చు. అలా చేయకుండా.. మా ఆదరణీయ తల్లిదండ్రులందరికి విజ్ఞప్తి అంటూ ప్రకటనతో చేతులు దులుపుకుంటే సరిపో తుందా..?

> ఏ ఒక్క విద్యార్థి అనుమతులేని పాఠశాలల్లో చేరినా.. అందుకు పూర్తి బాధ్యత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న విద్యాశాఖ అధికారులు వహించాలి. విద్యాశాఖ అధికారులకు తెలియకుండా ఒక పాఠశాలను నిర్వహిస్తున్నారు అంటే అది సాధ్యమా.. అసలు అలాంటి పరిస్థితి ఉంటుందా..?



పత్రిక ప్రకటన

> ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల దురాగ తలపై నేటి దినపత్రిక సూర్య మేజర్ న్యూస్ వరుస కథనాలను ప్రచురించబోతోంది. రేకుల షెడ్యూల్లో ఏసీ తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలు.. ఏమాత్రం భద్రత ప్రమాణాలను పాటించని పాఠశాలలు.. అనుమతి పొందిన కరికులం కాకుండా తమకు నచ్చిన కరికులం బోధిస్తున్న పాఠశాలల వ్యవహారాలను ఆధారాలతో పాఠకులు, విద్యాశాఖ అధికారుల ముందుకు కథనాల రూపంలో తీసుకొస్తాం.




## షైనింగ్ స్టార్స్ అవార్డు అందుకున్న కల్యం బాల మేధావి విద్యార్థులు

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్: అనంతపురం నందు జి.ఆర్. గార్డెన్ ఫంక్షన్ హాల్ నందు సోమవారం జరిగిన 2024-2025 విద్యా సంవత్సరంలో పదవ తరగతి నందు మెరుగైన ఫలితాలు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత కలెక్టర్ వినోద్ కుమార్ హాజరు కావడం జరిగింది ఇందులో కలెక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా బాలమేధావి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు 1).బి. జ్యేష్ఠ D/O బి ప్రకాష్ రెడ్డి 2). కె.బి. చంద్రశేఖర్ రెడ్డి S/O కె.బి. ఆంజనేయ రెడ్డి షైనింగ్ స్టార్స్ అవార్డును అందుకోవడం జరిగింది. అవార్డుతో పాటు మెడల్, పరిటాల సునీత చేతుల మీదుగా విద్యార్థులకు 20,000/- నగదు ప్రోత్సాహకాన్ని చెక్ రూపంలో అందజేయడం జరిగింది. గుత్తి ఉప విద్యాధికారి అయినా మల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులను ఇంకా ఉన్నత శిఖరాలను అధిరోహించి మీ తల్లిదండ్రులకు మీ పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించి అభినందించడం జరిగింది. మా విద్యార్థులను ఇంతటి స్థాయికి తీసుకువచ్చిన బాల మేధావి యాజమాన్యం వన్నూర్ స్వామి కు ,ఉపాధ్యాయ బృందానికి మేము ఎప్పుడు రుణపడి ఉంటామని తెలియజేశారు.

## వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం




అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం తాటిచర్ల, ఏ.నారా యణపురం గ్రామాల లో ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి శాస్త్రవేత్తల బృందం వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. కీటక శాస్త్రవేత్త డా.పి.దుమురుగన్ వేరుసెనగ, ఆముదం,కంది, శెనగ, బత్తాయి పంటలలో వాటిలో వచ్చే చీడ పీడలు వాటి సస్యరక్షణ. నీటి యాజమాన్యం గురించి తెలిపారు. శాస్త్రవేత్త డాక్టర్ మాధవి కెవికె అందిస్తున్న సేవలు, విత్తనాల లభ్యత, డ్రోన్ ద్వారా పిచికారి, గొర్రెలు,మేకలు పశుపోషణ, వ్యాధులు నివారణ చర్యలు గురించి తదితర అంశాలను తెలియజేశారు. వెటర్నరి డా.శారద పశు సంవర్ధక శాఖ ద్వారా పాడి రైతులకు అందిస్తున్న వివిధ పథకాల గురించి తెలియచేశారు, ఏఈవో మురళీకృష్ణ అన్నీ గ్రామాలలో వేరుశనగ విత్తన పంపిణి జరుగుతుందని, వేరుశెనగ కావాల్సి రైతులు తప్పకుండా తమ గ్రామ రైతు సేవ కేంద్ర సిబ్బందిని కలిసి వేరుశనగ కాయలను రిజిస్ట్రేషన్ చేసి తీసుకోవాలని తెలియజేశారు. ఆర్ఎస్‌కె సిబ్బంది లోకేశ్వరి, రాజేశ్వరి, జయచంద్రారెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్లు,జడ్.బి.యన్.ఎఫ్ సిబ్బంది ఉమాశంకర్, ఓబుళపతి, చంద్రాయుడు, ప్రియాంక, సంజీవరెడ్డి, ముత్యాలప్ప రామమోహన్, సుశీలమ్మ, వణురుస్వామి, రమ్య ఆ గ్రామాల టీడీపి నాయకులు, ఆ గ్రామల రైతులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో అవార్డులు పంపిణీ..

కూడేరు మేజర్ న్యూస్: జిల్లా కేంద్రంలోని జి ఆర్ ఫంక్షన్ హాల్ నందు జిల్లా స్థాయి సైనింగ్ స్టార్స్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంజరిగింది, ఈ కార్యక్రమంలో కూడేరు మండలం నుండి నలుగురు విద్యార్థులు అవార్డులను పొందడం జరిగినది,ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్మీడియట్ కళాశాలలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన మండల స్థాయి టాపర్లను గుర్తించి ఒక్కొక్కరికి ఇరవై వేల నగదు ప్రోత్సాహం,సర్టిఫికెట్లు సోమవారం అందజేయడం జరిగింది,గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులను ఉన్నత చదువులు చదివేందుకు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ఎన్ డి ఏ కూటిమి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ విద్యార్థులను ప్రోత్సహించేలా ఈ కార్యక్రమం ప్రభుత్వం తీసుకువచ్చింది అని తెలియజేశారు.కూడేరు ఉన్నత పాఠశాల నుండి ఈడిగ గాయత్రి ,,మాసుల జాహ్నవి. అలాగే కరుట్లపల్లి ఉన్నత పాఠశాల నుండి కుమ్మెత జయసూర్య రెడ్డి, నొస్సం నికిత, ఈ నలుగురు విద్యార్థులకు ఈ అవార్డులు అందుకున్నారు,వీరిని ఆయా పాఠశాలప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులు మహమ్మద్ గౌస్, సాయికృష్ణాభినందించారు..



## ఘనంగా నూతన వ్యవసాయ మార్కెట్ పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారం

### - వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా గురుమూర్తి స్వామి, వైస్ చైర్మన్ మనోహర్ శ్రీదేవి
### - హాజరైన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి



మడకశిర మేజర్ న్యూస్: వ్యవసాయ మార్కెట్ నూతన చైర్మన్, వైస్ చైర్మన్, పాలకమండలి సభ్యులు ప్రమాణ స్వీకార కార్యక్రమం స్థానిక పట్టణ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గురుమూర్తి స్వామి, వైస్ చైర్మన్ గా మనోహర్ శ్రీదేవి అదేవిధంగా మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో వారు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు మాట్లాడుతూ, గత వైసిపి ప్రభుత్వంలో ఏర్పడిన మార్కెట్ కమిటీ మాదిరిగా కాకుండా ప్రస్తుతం నూతనంగా ఏర్పడిన వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యులు మార్కెట్ యా ర్డ్ అభివృద్ధి కోసం కృషి చేయాలని, నియోజకవర్గంలోని రైతులు పండించిన చింత, వేరుశెనగ, వక్క, మిర్చి, తదితర పంటలకు స్థానికంగానే మార్కెటింగ్ సౌలభ్యం కల్పించి, మార్కెట్ యార్డ్ అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలన్నారు. గతంలో వ్యవసాయ మార్కెట్ పాలకమండలి సభ్యుల పదవులు డబ్బులకు అమ్ముకున్న దాఖలాలు ఉన్నాయన్నారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో నిబద్ధతకు పెద్ద పీట వేస్తూ, పార్టీకి కష్టపడిన నాయకులను గుర్తించి కులాల వారిగా పదవులను అందించడం జరిగిందన్నారు.40 సంవత్సరాల పార్టీకి నిబద్ధతతో కష్ట కాలంలో పార్టీని ముందుకు నడిపిన గురుమూర్తిని చైర్మన్ గా, అదేవిధంగా పార్టీకి విశేష సేవలందించిన మనోహర్ సతీమణి శ్రీదేవి వైస్ చైర్మన్ పదవి రావడం సంతోషించదగ్గ విషయ మని ఆయన తెలిపారు. పార్టీని నమ్ముకొని పార్టీ కోసం కష్టపడి పనిచేసిన నాయకులకు, కార్యకర్తలకు ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అంజనప్ప, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు పేర్ల పార్థసారథి రెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు జడ్పిటిసి సభ్యులు కౌన్సిలర్లు క్లస్టర్ ఇన్చార్జులు అన్ని అనుబంధ సంఘాల నాయకులు, జనసేన బిజెపి టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సైనిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాయలసీమ జిల్లాల స్పర్శ్ కామన్ సర్వీస్ సెంటర్స్ ఏర్పాటుపై శిక్షణ ప్రారంభం



అనంతపురము, మేజర్ న్యూస్: మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యుల పెన్షన్ సమస్యల పరిష్కారాన్ని సులభతరం చేసేందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సైనిక్ సంక్షేమ డైరెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాయలసీమ జిల్లాల జోనల్ స్థాయి స్పర్శ్ కామన్ సెంటర్స్ ఏర్పాటు పై నిర్వహిస్తున్న 4 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం నాడు ఆర్‌డీటీఏఎఫ్ ఎకాలజీ సెంటర్లో ఉమ్మడి జిల్లాల సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయవాడ నుండి రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ వి. వెంకట్ రెడ్డి వర్చ్యువల్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ మాజీ సైనికులు, సైనిక వితంతువులు, అమర జవాన్ ల కుటుంబ సభ్యుల పెన్షన్ సమస్యలు, పేర్ల సవరణలు తదితర అంశాల సత్వర పరిష్కారం కోసం కేంద్రీయ సైనిక్ బోర్డు ఏర్పాటు చేసిన స్పర్శ్ వెబ్ అప్ నిర్వహణపై రాష్ట్రంలో ప్రతి జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి కార్యాలయాల్లో కేంద్రీయ సైనిక్ బోర్డు, రాష్ట్ర సైనిక్ బోర్డు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కామన్ సర్వీస్ సెంటర్స్ నిర్వహణపై శిక్షణ కార్యక్రమాన్ని దశల వారిగా నిర్వహిస్తున్నామని, ఈ కార్యకరామాన్ని రాయల సీమ జిల్లాల జోన్ నుండి మొదలుపెట్టి , ట్రైనింగ్ నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన అనంతపురము జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప ను డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డి అభినందించారు.

స్పర్శ్ కామన్ సర్వీస్ సెంటర్స్ నిర్వహణకోసం రాయలసీమ జిల్లాలలో ఒక్కో జిల్లా నుండి ఇద్దరు చొప్పున మాజీ సైనికులను ఎంపిక చేసి 4 రోజుల పాటు రెసిడెన్షియల్ ట్రైనింగ్ ను ఆర్ డీ టీ ఏఎఫ్ ఎకాలజీ సెంటర్లో నిర్వహిస్తున్నామని, ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ కోరారు. డైరెక్టరు కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ కెప్టెన్ డాక్టర్ సత్యప్రసాద్ వర్చ్యువల్ గా విజయవాడ నుండి పాల్గొన్నారు. శిక్షణ ప్రారంభం అనంతరం, ఉమ్మడి అనంతపురం జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప మాట్లాడుతూ మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యుల పెన్షన్ సమస్యల పరిష్కారానికి స్పర్శ్ కామన్ సర్వీస్ సెంటర్ల నిర్వాహకులు సహానుభూతితో పని చేయాలని సూచించారు. రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డి ఎంతో శ్రద్ధ తీసుకుని ఏర్పాటు చేసిన స్పర్శ్ శిక్షణ కార్యక్రమంలో అన్ని అంశాలపై శ్రద్ధతో అవగాహన పొందాలని, శిక్షణ అనంతరం వారి వారి జిల్లాల్లో మాజీ సైనికులకున్న స్పర్శ్ పెన్షన్ వెబ్ యాప్ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బాపట్ల జిల్లా నుండి వచ్చిన ట్రైనర్ రెడ్డి శ్రీనివాస వరప్రసాద్, లక్ష్మణ రావు, రాయల సీమ జిల్లాల స్పర్శ్ కామన్ సర్వీస్ సెంటర్స్ నిర్వాహకులు, జిల్లా సైనిక్ సంక్షేమ కార్యాలయ సిబ్బంది గిరీష్, బాబా ఫక్రుద్దీన్, అమర్ లాల్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశ్రమల ఏర్పాటుకు భూములను గుర్తించండి..

### - తహసిల్దార్లకు ఎమ్మెల్యే పల్లె ఆదేశం



పుట్టపర్తి. మేజర్ న్యూస్:పుట్టపర్తి నియోజకవర్గం లోని ఆయా మండలాల్లో పరిశ్రమల ఏర్పాటు కోసం ప్రభుత్వ భూములను సత్వర్యమే గుర్తించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర ఆయా మండల తహసిల్దార్లకు సూచించారు. సోమవారం పుట్టపర్తిలోని రెవెన్యూ సబ్ డివిజన్ కార్యాలయంలో ఆర్డీఓ కు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఛాంబర్ ను సోమవారం ఆర్డీఓ సువర్ణ తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర ప్రారంభించారు. ఆర్డీవో ప్రత్యేక ఛాంబర్ లో నియోజకవర్గానికి చెందిన ఆయా మండలాల తహసిల్దార్లతో ఎమ్మెల్యే పల్లె సింధూర రెవిన్యూ సమస్యలపై చర్చించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పుట్టపర్తి నియోజకవర్గంలోని ఆయా మండలాల్లో ఉన్న ప్రభుత్వ భూములను గుర్తించాలని ఎమ్మెల్యే సూచించారు. స్మశాన వాటికలకు స్థలాలు వెంటనే గుర్తించాలని సూచించారు. రెవిన్యూ పరంగా ప్రజల నుంచి అనేక పిర్యాదులు వస్తున్నాయని వాటికి స్థానికంగా ఆయా మండలాల పరిధిలో తహశీల్దార్లు, రెవిన్యూ అధికారులు సమన్వయంతో పరిష్కారం చూపాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సమస్యల పరిష్కారం కోసం అధికారులు జవాబుదారితనంతో పనిచేయాలన్నారు. ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గంలో ప్రజలకు రెవిన్యూ పరంగా ఎలాంటి వివాదాలకు తావులేకుండా పనిచేయాల్సిన బాధ్యత ఆయా మండల తహసిల్దార్ లపై ఉందని సూచించారు. అందరం కలిసికట్టుగా ప్రజల కోసం పనిచేద్దామని పిలుపునిచ్చారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో పాటు అభివృద్ధి పనులను ముందు తీసుకెళ్లే బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ సమావేశంలో నియోజకవర్గానికి చెందిన 6 మండలాల తహసీల్దారులు అనంత ఆచారి ,రామ్నాథ్ రెడ్డి రంగనాయకులు, షాబుద్దీన్ , రామాంజనేయులు, కళ్యాణ్ తో పాటు పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతికుమార్ రెవిన్యూ అధికారులు పాల్గొన్నారు.

# సీఎం విజన్‌తో రాష్ట్ర భవిష్యత్ మారనుంది

**-ఆయన స్ఫూర్తితోనే రాప్తాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నాం**
**-సీఎం చంద్రబాబు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో ఎమ్మెల్యే పరిటాల సునీత**



**రాప్తాడు మేజర్ న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని నియోజకవర్గాల్లో చేపట్టిన 2047-విజన్ యాక్షన్ ప్లాన్ రాష్ట్ర భవిష్యత్తును మార్చనుందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు స్వర్ణాంధ్ర కార్యాలయాలను వర్చువల్‌గా ప్రారంభించి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే పరిటాల సునీత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన సందేశాన్ని ఆమె అధికారులతో విన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ముఖ్యంత్రి చంద్రబాబు ఎంతో దూర దృష్టితో ఆలోచిస్తున్నారని.. రానున్న నాలుగేళ్లలో అభివృద్ధి ఎలా ఉంటుందో చూస్తారన్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్క్ లు ఏర్పాటు చేస్తున్నారని.. అందులో భాగంగా దాదులూరులో ఇప్పటికే ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభించామన్నారు. రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్టు చెప్పారు. వైసీపీ నాయకుల హయాంలో జాకీ పరిశ్రమను కమీషన్ల కోసం వెళ్లగొట్టారని.. ఈ స్థానంలో గార్మెంట్స్ పరిశ్రమను తీసుకురావాల్సి ఉందన్నారు. అలాగే పేరూరు జలాశయానికి నీరు తీసుకొస్తే.. వ్యవసాయం వృద్ధి సాధించడంతో పాటు పరిశ్రమలు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. రాప్తాడు నియోజకవర్గం ఎక్కువ భాగం బెంగళూరు జాతీయ రహదారికి ఆనుకుని ఉందని.. రియల్ ఎస్టేట్, వ్యవసాయ రంగాలతోపాటు సోలార్ మరియు ఇతర పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. పీ4 కార్యక్రమం ద్వారా పేదరిక నిర్మూలనకు చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఆయన స్ఫూర్తితో రానున్న నాలుగేళ్లలో అనేక కార్యక్రమాలు చేపడుతామని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రామ్మోహన్ , ఎంపీడీవో విజయలక్ష్మి , తహసిల్దార్ విజయకుమారి , ఈ ఓ ఆర్ డి ఆనంద్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి హామీ పని దినాలు
## సద్వినియోగం చేసుకోండి

**-గోనుగుంట్ల భూషణ్ సర్పంచుల సంఘం అధ్యక్షులు ఉమ్మడి అనంతపురం జిల్లా.**



**తాడిమర్రి ,మేజర్ న్యూస్** ఉపాధి హామీ పథకం శ్రామికుల కోసం ప్రభుత్వం 150 రోజుల పని దినాలు కల్పించిందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్,ఉమ్మడి అనంతపురం సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్ పరిశీలించారు. సోమవారం తాడిమర్రి మండలం నిడిగల్లు గ్రామంలో ఉన్న నాగల వంక సప్లై ఛానల్ లో జరుగుతున్న పనులను పరిశీలించడమే కాక మండలం తీవ్ర కరువు మండలం కింద ఎంపికైనందున మన మండలంలో 150 రోజులు కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు మనకి పెంచడమైనది. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామంలో ప్రజలతో సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రణాళిక పనులు చేపట్టి అభివృద్ధి పరుస్తామన్నారు. పంచాయతీ ప్రజలకు తాగునీరు, సీసీ రోడ్లు వీధిలైట్లు నిర్మాణంలో రాజీలేని పోరాటం చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తానని హామీ ఇచ్చారు.

## యోగతోనే ఆరోగ్యం లభ్యం

**- ఆర్డీవో మహేష్, మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** యోగతోనే శరీర ధృఢత్వంతో పాటు చక్కటి ఆరోగ్యం జీవితాంతం లభిస్తుందని ఆర్డీవో మహేష్ మున్సిపల్ కమిషనర్, ప్రమోద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మే నెల 25 నుంచి జూన్ నెల 21 వరకు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని అవగాహన యోగా తరగతులను నిర్వహించడం జరుగుతోందని, ఇందులో భాగంగానే ప్రజలకు, ప్రభుత్వ అధికారులకు, స్వచ్ఛంద సంస్థలకు, యువతి యువకులకు, వృద్ధులకు, అన్ని వయస్సుల వారికి యోగా పై శిక్షణ అవగాహన ఇవ్వడం జరుగుతోందని తెలిపారు. ఈ నెల 11వ తేదీన జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కలెక్టర్ చేతన్, జాయింట్ కలెక్టర్, ఆరోగ్య శాఖామంత్రి సత్య కుమార్, ఎస్పీ రత్న, తదితర ఉన్నతాధికారులు ధర్మవరంలో జరిగే యోగ దినోత్సవ అవగాహన సదస్సుకు వారు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. అనంతరం పట్టణములోని పలుకూడినిలో ర్యాలీలను నిర్వహించి, యోగాఉపయోగాలను వారు ప్రజలకు వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ పెనుబోలు విజయభాస్కర్, జిల్లా యోగా అసోసియేషన్ అధ్యక్షుడు సోమేశ్వర్ రెడ్డి, యోగా మాస్టర్స్ నరసింహులు నారాయణరెడ్డి భాస్కర్ రెడ్డి ఈశ్వరయ్య కట్టా రవితోపాటు సత్రశాల ప్రసన్నకుమార్, యోగా శిక్షకులు, అభ్యాసకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రజల ఫిర్యాదుల పరిష్కారమే మా లక్ష్యం

**- ఆర్డీవో మహేష్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజల ఫిర్యాదుల పరిష్కారమే మా లక్ష్యము అని, ఇందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం ఆర్డిఓ కార్యాలయంలో డివిజన్ పరిధిలోని ఏడు మండలాలలో గల ప్రజల సమస్యలను ఫిర్యాదుల ద్వారా స్వీకరించి పరిష్కరించేందుకు తమ కృషి చేస్తున్నామని ఆర్డిఓ మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్డీవో కార్యాలయంలో ఆర్ఓఆర్ కింద 04, దరఖాస్తులు, హౌస్ సైట్ 01, పత్తివే డిస్ట్రిబ్యూట్ 2, ప్రభుత్వ భూముల ఫిర్యాదులు ఒకటి, ఎయిర్రోక్మెంట్ గవర్నమెంట్ ల్యాండ్స్ ఒకటి, యాక్సిడెంట్ వేరియేషన్ ఒకటి మొత్తం పది రావడం జరిగిందని తెలిపారు. అదే డివిజన్ పరిధిలో బత్తలపల్లి, చెన్నై కొత్తపల్లి ఆర్ఓఆర్లు రెండు, ధర్మవరంలో పత్తి డిస్ట్రిబ్యూట్, ఆర్ఓఆర్, ఎంకరోజ్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ అండ్, అలాట్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్ అండ్ హౌస్ సైట్ వి 06, ముదిగుబ్బ పాతవే డిస్టిబూట్ 2, కనగానపల్లి, రామగిరి, తాడిమర్రి మండలాలలో మొత్తం మెరిసి 10 రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితోపాటు తహసిల్దార్లు పాల్గొన్నారు.

### మహాబలేశ్వర
## స్వామికి ప్రత్యేక అభిషేకాలు



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం హెచ్.ఎల్.సి కాలనీలోని శ్రీ కొల్హాపూర్ మహాలక్ష్మి ఆలయం, సద్గురు వల్లి స్వామి ఆశ్రమంలో కొలువైన శ్రీ మహాబలేశ్వర స్వామికి సోమ వారం ప్రత్యేక అభిషే కాలు నిర్వహించారు. సాయంత్రం వేద పండితులు చెరుకు రసం నేరేడు పండ్ల రసాలతో భక్తుల స్వహస్తాలతో స్వామివారికి అభిషేకాలు గావింపజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు విజయ్ కుమార్ భక్తులకు తీర్థ ప్రసాదాలను వితరణ గావించారు.

## యోగాతో మంచి ఆరోగ్యం



**రొద్దం, మేజర్ న్యూస్ :** యోగాతో మంచి ఆరోగ్యం, మానసిక ప్రశాంతత లభిస్తుందని ఎంపీడీవో రామకుమార్, ఈవో పీఆర్డి గోవిందప్ప పేర్కొన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాల నుండి పురవీధుల గుండా ర్యాలీ నిర్వహించారు. మానవహారంగా ఏర్పడి యోగా చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజలకు అవగాహన కల్పించారు. జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగ కార్యక్రమాల్లో హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ భాగ్యలక్ష్మి, డిటి చంద్రశేఖర్, వీఆర్వో బాబా, రాము, ప్రజా ప్రతినిధులు చంద్రమౌళి, వీరాంజనేయులు, చెన్నకేశవులు, సురేష్, ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## బత్తలపల్లిలో అక్రమ రేషన్ బియ్యం పట్టివేత

**-ఒకరిపై కేసు నమోదు**



**బత్తలపల్లి మేజర్ న్యూస్:** అనంతపురం రీజినల్ విజిలెన్స్ అధికారులు, బత్తలపల్లి రెవెన్యూ అధికారులతో కలిసి నిర్వహించిన తనిఖీలలో బత్తలపల్లి మండలం, బృందావనం కాలనీకి చెందిన మల్లికార్జున నాయక్ ఇంట్లో అక్రమంగా నిల్వ ఉంచిన 750 కిలోల ప్రభుత్వ చౌకధర బియ్యాన్ని (రేషన్ బియ్యం) స్వాధీనం చేసుకున్నారు.
విజిలెన్స్ అధికారులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు ఈ దాడులు నిర్వహించారు. తనిఖీలలో ఎలాంటి అనుమతులు లేకుండా, ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని కిలో రూ. 18 చొప్పున కొనుగోలు చేసి, వాటిని బెంగుళూరులో కిలో రూ. 24కు విక్రయించేందుకు మల్లికార్జున నాయక్ తన ఇంట్లో నిల్వ ఉంచుకున్నట్లు గుర్తించారు. బత్తలపల్లి ఎమ్మార్వో స్వర్ణలత ఇచ్చిన ఫిర్యాదు మేరకు మల్లికార్జున నాయక్‌పై కేసు నమోదు చేసి, తదుపరి విచారణ నిమిత్తం బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బత్తలపల్లి సీఎస్డీటీ రామకృష్ణ, విజిలెన్స్ ఎస్సై శ్రీ గోపాలుడు, రీజినల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ రవీంద్రనాథ్, వీఆర్ఓ చెన్నకేశవ ప్రసాద్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో మారుతి ప్రసాద్ జన్మదిన వేడుకలు..



**రామగిరి మేజర్ న్యూస్:** రామగిరి మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి మారుతి ప్రసాద్ పుట్టినరోజు సోమవారం సందర్భంగా మన ప్రియతమ నేత రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీత చేతుల మీదుగా అనంతపురంలో ఘనంగా జరిగాయి. స్వయంగా పరిటాల సునీతమ్మ కేక్ కట్ చేసి మారుతి ప్రసాద్ ఆశీస్సులు అందించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది .ఈ కార్యక్రమంలో రామగిరి మండలం తెలుగు యువత అధ్యక్షులు లింగా శ్రీధర్ నాయుడు, ఆత్మకూరు కన్వీనర్ శ్రీనివాసులు, శశాంక గారు. జై చంద్ర నాయుడు, డాక్టర్ రామ్మోహన్ చౌదరి,ఆనంద్, రఘు రాములు, దుబ్బార్లపల్లి వెంకటేష్ ,పరిటాల యూత్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## యోగ ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి..

**మండల స్థాయి అధికారులు**




**రామగిరి మేజర్ న్యూస్:** యోగ ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని రామగిరి మండల స్థాయి అధికారులు పేర్కొన్నారు. సోమవారం యోగాంధ్ర-2025 కార్యక్రమంలో భాగంగా యోగ పైన అవగాహన ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగా వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని ఇటీవల కాలంలో చాలామంది సరైన వ్యాయామం లేక అనారోగ్యానికి గురవుతున్నారని రోజులో కనీసం అరగంట పాటు యోగ చేయడం వల్ల మానసిక ఉల్లాసం మంచి ఆరోగ్యం ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని శాఖ అధికారులు పాల్గొన్నారు.

## అథ్లెటిక్స్ ప్లేయర్‌కి అండగా నిలిచిన కర్ణాటక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమాన సేవా సంఘం



చిలమత్తూరు, మేజర్ న్యూస్ :భారతదేశం తరపున ఆడుతున్న ప్రకాష్ మగధీర అథ్లెటిక్ క్రీడాకారులకి అఖిల కర్ణాటక పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానుల సేవా సంఘం అండగా నిలవడం జరిగింది. అథ్లెటిక్ ప్రకాష్ కి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు కేసి మురళి గౌడ, గౌరవాధ్యక్షులు ఎంసీ మంజునాథ , కోలార్ జిల్లా అధ్యక్షులు ఎంపీ ఎస్ మంజునాథ, నాయకులు ఎం ఎల్ మంజునాథ, ఆర్ పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సినీ నాయకుడు వజ్రం రఘు తదితరులు ఉన్నారు.

## ఉపాధి హామీ కూలి మృతి



తలుపుల, మేజర్ న్యూస్:మండలం బట్రేపల్లి గ్రామానికి చెందిన కదిరయ్య (54) గ్రామీణ ఉపాధి హామీ పథకం చెరువులో పని చేస్తుండగా అనారోగ్యానికి గురై అక్కడ నుంచి ఇంటికి వెళ్లి వైద్యం కోసం కదిరి ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కదిరప్ప హుటా హుటాయిన అక్కడికి చేరుకొని ఎంపీడీవో నసీమా కు చరవాణి ద్వారా మాట్లాడగా, మృతునికి 50వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించి నట్లు తెలిపింది. ప్రభుత్వం నుంచి ఉపాధి హామీ పథకం ప్రయోజనాల ను ఎక్స్ ఇరిగేషన్ ఐదు లక్షల బీమా సాయం మొదలైన కుటుంబానికి మంజూరు చేయాలని బి. కదిరప్ప డిమాండ్ చేశారు.

## ప్రతిభ చాటిన ఆరుగురు మండల విద్యార్థులకు సత్కారం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :గత పదవ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో ప్రతిభ చాటి సంబంధిత పాఠశాలల్లో ప్రథమ స్థానంలో నిలిచిన ఆరుగురు విద్యార్థులకు సోమవారం జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో సత్య సాయి జిల్లా కలెక్టర్ చేతన్ కుమార్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి శాసనసభ్యులు పల్లె సింధూర రెడ్డి చేతుల మీదుగా ఘనంగా సత్కరించి షైనింగ్ స్టార్ అవార్డులు అందజేశారు. మండలంలో 592 మార్కుల తో మండల టాపర్గా నిలిచిన శ్రీ సాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలకు చెందిన మెగావత్ ఇందు, శ్రీ రామకృష్ణ పాఠశాలకు చెందిన సాయి కీర్తి, 589 మార్కులు సాధించిన పివిఎస్ పాఠశాలకు చెందిన విద్యార్థిని రమ్యశ్రీ, ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన హర్షవర్ధన్, 586 మార్కులు సాధించిన పీవీఎస్ పాఠశాల విద్యార్థిని వర్షిని, 585 మార్కులు సాధించిన ప్రభుత్వ పాఠశాలకు చెందిన నరసింహ దేవాను ఘనంగా సత్కరించి, 20000 రూపాయలు నగదు పురస్కారం, ప్రశంసా పత్రం, మెడల్ అందజేశారు. పాఠశాల స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రోత్సహించడానికి ఉన్నత చదువు ద్వారా సమాజంలో వారు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి వారిలో ప్రేరణ కల్పించడానికి ప్రభుత్వం షైనింగ్ స్టార్ పేరిట గుర్తించి వారికి నగదు, ప్రశంసా పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంబంధిత పాఠశాలలకు చెందిన యాజమాన్యం విద్యార్థులను అభినందించారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం : తహశీల్దార్



తనకల్లు, మేజర్ న్యూస్ :ప్రతిరోజు యోగా చేయ డం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని తహసీల్దార్ శోభా సువర్ణమ్మ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్స వంలో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంలోని స్థానిక పంచాయతీ కార్యాలయం నుండి పుర వీధుల్లో యోగాంధ్ర మాస్ ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ప్లకార్డులు ప్రదర్శిస్తూ, యోగా వల్ల కలిగే ప్రయోజనాలు గురించి నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డి రాజశేఖర్, ఏపీఎం జయంతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ జయమ్మ లక్ష్మీదేవి, పంచాయతీ సెక్రటరీ కృష్ణమూర్తి రెడ్డి, పంచాయతీ, వెలుగు, సచివాలయ, ఆరోగ్య, అంగన్వాడి, ఉపాధి హామీ సిబ్బంది ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధికి లక్ష విరాళం



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్మి పబడుతున్న శ్రీ సీతా రామాలయం ఆలయ అభివృద్ధి కొరకు మండల కేంద్రంలో రైల్వే శాఖలో పని చేస్తూ మృతి చెందిన రాజు నాయక్ జ్ఞాపకార్థంగా సతీమణి భారతి, కుమారుడు కేశవులు ఆలయ అభివృద్ధి కొరకు తమ వంతు సేవగా లక్ష రూపాయలు విరాళంగా అందజేశారు. దాత కుటుంబాన్ని కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా సన్మానించారు. కార్యక్రమంలో నగేష్ కుమార్, మాజీ సర్పంచ్ బొమ్మిరెడ్డి నరసింహారెడ్డి, వేమయ్య, కెసి వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# దళిత బాలికపై అత్యాచారం ఘటనలో సమగ్ర దర్యాప్తు జరిపించాలి

## – ఎస్పీ రత్నను కలిసి వినతి పత్రం అందజేసిన వైసిపి నేతలు



పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం ఏడుగురుపల్లిలో దళిత బాలికపై 14 మంది అత్యాచారం చేసిన ఘటనకు సంబంధించి సమగ్ర విచారణ జరిపించి నిందితులను కఠినంగా శిక్షించాలని వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ఎస్పీ రత్నను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పుట్టపర్తిలో వారు మాట్లాడుతూ దళిత బాలికపై ఎంత అఘాయిత్యం జరిగిన హోం మంత్రి దళిత మహిళ అయి ఉండి కూడా స్పందించకపోవడం సిగ్గుచేటు అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో మహిళల మానప్రాణాలకు రక్షణ లేకుండా పోతోందని వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ మండిపడ్డారు. మహిళలకు అన్యాయం జరిగితే అదే వారికి చివరి రోజు అని చెప్పిన సీఎం చంద్రబాబు ఇప్పుడేం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. ఎప్పుడూ సనాతన ధర్మం గురించి మాట్లాడే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దళిత మహిళకు అన్యాయం జరిగితే చోద్యం చూస్తున్నారు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో తరచూ జరుగుతున్న నేరాలకు సంబంధించి సమగ్ర విచారణ జరిపించాలన్నారు. రామగిరి మండలం లో జరిగే నేరాలు బయటకు రావడంలేదని మూడు పోలీస్ అవుట్ పోస్టులు ఏర్పాటు చేసి ఎస్పీ స్థాయి అధికారిని రామగిరి, కనగానిపల్లి మండలాలకు ఇన్చార్జిగా నియమించాలన్నారు. తప్పు చేసిన మా వాడే అంటూ అక్కడ పరిటాల కుటుంబం వెనకేసు కొస్తుండడం వల్లనే ఇటువంటి అఘాయిత్యాలు తరచూ జరుగుతున్నాయని మండిపడ్డారు. దళిత బాలిక పై అత్యాచారం చేసి వీడియోలు చిత్రీకరించి తరచు అఘాయిత్యాలకు పాల్పడుతున్న దోషులను కఠినంగా శిక్షించాలన్నారు. రామగిరి మండలంలోని గ్రామాల్లో ఇటువంటి అమానుష ఘటనలు ఎన్నో జరుగుతున్నాయని వెలుగులోకి రాకుండా అక్కడ పరిటాల కుటుంబం వాటిని అడ్డు కుంటూ ఉంటున్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఎస్ పి ని కోరామన్నారు.

# యోగా రోజువారి అలవాటుగా చేసుకోవాలి



నల్లచెరువు, మేజర్ న్యూస్ : యోగా రోజువారి కార్యక్రమాల్లో భాగంగా అలవాటుగా మారాలని వైస్ ఎంపీపీ నారాయణ స్వామి అన్నారు. సోమవారం జిల్లా అధికారులు ఆదేశాలు మేరకు ఎంపీడీఓ రఘునాథ్ గుప్తా,తహసీల్దార్ రవి కుమార్ నేతృత్వంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ కూడలి వరకు యోగాంధ్ర ర్యాలీని నిర్వహించి బస్టాండ్ కూడలిలో మానవహారం ఏర్పా టు చేశారు. యోగా వలన కలిగే లాభాలు, తదితరాల పై వివరంగా అవగాహన కల్పించారు. వైస్ ఎంపీపీ నారాయణ స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు రోజువారి అలవాటులో భాగంగా యోగాను చేర్చుకోవాలని యోగా శారీరక, మానసిక, ఆధ్యాత్మిక, ఆరోగ్యం కోసం ఒక అభ్యాసం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పంచరత్నమ్మ, డిప్యూటీ తహసీల్దార్ రవి నాయక్, ప్రత్యేకాధికారి సూర్యనారాయణ, ఏపీఓ రమణప్ప. మండల వ్యవసాయ అధికారిని భారతి, ఎంఈఓ తిరుపాల్ నాయక్, అర్డబ్ల్యూ ఎస్ జెఈ కవిత, వైద్యధికారిణి కల్పనా రెడ్డి, ఉద్యానశా ఖధికారి లావణ్య, కార్యదర్శి నరేష్ కుమార్, సిడిపిఓ జయంతి, సూపర్వైజర్ రఫీ మున్నీసా, రెవెన్యూ ఇన్స్పెక్టర్ లక్ష్మీదేవి, వీఆర్వోలు నీలకంఠ రెడ్డి, జ్యోతి, సుశీల, ఇమ్రాన్, నిర్మల, శ్రీనివాసులు, ముబారక్, రబ్బాని, అరవింద్, మాజీ జెడ్పిటిసి నాగభూషణ్ నాయుడు, భాజపా నాయకులు అంజనేయులు, కెసి వెంకటనారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు షఫీ, టీచర్ సుభహన్, ఆశా సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది కార్యాలయం రవి.పతి అన్ని శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎంజెపి కళాశాల విద్యార్థిని కవితా బాయి షైనింగ్ స్టార్ అవార్డుకు ఎంపిక

## – హర్షం వ్యక్తం చేసిన కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్



గుడిబండ మేజర్ న్యూస్: స్థానిక పట్టణంలోని మహాత్మా జోతిబా పూలే గురుకుల కళాశాల విద్యార్థిని కవితా బాయి ఇంటర్ ఫలితాలలో 982 మార్కులు పొంది షైనింగ్ స్టార్ అవార్డు ఎంపిక కావడంతో ప్రిన్సిపాల్ ప్రసాద్ వర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కొత్త చెరువు వేంకటేశ్వర కళ్యాణ మంటపంలో సోమవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమం లో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్ 20,000/ రూపాయల చెక్కును విద్యార్థిని కవిత భాయ్ కి అందజేశారు. అనంతరం, మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి స్వయంగా ప్రశంస పత్రం విద్యార్థినికి అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సత్య సాయి జిల్లా కలెక్టర్ చేతన్ మాట్లాడుతూ, విద్యార్థులు బాగా చదివి, జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు సమాజానికి సేవ చేయాలని విద్యార్థులకు ఆయన సూచించారు. అనంతరం పుట్టపర్తి ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లాడుతూ, నేటి సమాజంలో విద్యార్థినిలు బాగా చదివి మంచి భవిష్యత్తును ఏర్పరుచుకోవచ్చు నని ఆమె తెలిపారు. అనంతరం మాజీ మంత్రి పల్లె రఘునాథ రెడ్డి మాట్లాడుతూ, మనిషి జీవితాన్ని మార్చే శక్తి కేవలం విద్యకు మాత్రమే ఉంటుందని తద్వారా సమాజంలో మంచి గౌరవ మర్యాదలు, పేరు ప్రతిష్టలు సంపాదించు వచ్చునని ఆయన తెలిపారు..ఈ సందర్భంగా విద్యార్థిని కవితా బాయి తో పాటు కళాశాల ప్రిన్సిపాల్ ను కూడా వారు అభినందించారు., ఈ కార్యక్రమంలో సత్యసాయి జిల్లా కలెక్టర్ చేతన్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, ఎం జె పి కళాశాల ప్రిన్సిపల్ ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థిని లు, ఆనంద్ నాయక్, బోధ నేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యోగాపై అవగాహన ర్యాలీ



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో యోగా పై అవగాహన ర్యాలీని మండల అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్వహించారు. ఈ ర్యాలీ స్థానిక వెలుగు ఆఫీస్ నుండి స్టేట్ బ్యాంక్ వరకు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ దాసరి సునీత, ఎమ్మార్వో పుణ్యవతి , ఎంపీడీవో సల్మాన్ పాల్గొన్నారు. ఈ ర్యాలీ లో భాగంగా ప్రజలకు యోగా ప్రాముఖ్యత స్లొగన్స్ ద్వారా తెలియజేస్తూ మానవహారం పాటించి ప్రజలకు యోగ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సదాశివ , వెలుగు ఏపీఎం, ఏపీ ఓ,పంచాయతీ కార్యదర్శి టి. పెద్ద శ్రీనివాసులు , మండల తెదేపా నాయకులు బి.నారాయణ స్వామి, రవీంద్ర,మాజీ ఎంపీపీ కదిరప్ప , మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు,పంచాయతీ సిబ్బంది, సచివాలయ సిబ్బంది,వెలుగు సీసీ లు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# బాలికపై అత్యాచారం చేసిన నిందితులు అరెస్ట్

## – పుట్టపర్తిలో కేసు వివరాలను వెల్లడించిన ఎస్పీ రత్న

**పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్:** శ్రీ సత్య సాయి జిల్లా రామగిరి మండలం ఏడు గుర్రాల పల్లిలో దళిత బాలికపై అత్యాచారం చేసిన కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్పీ రత్న పేర్కొన్నారు. పుట్టపర్తిలో ఆమె మీడియాతో మాట్లాడుతూ 14 మంది అత్యాచారానికి పాల్పడినట్లు నలుగురు రాజీ పోవాలంటూ తనపై ఒత్తిడి తీసుకొచ్చినట్లు బాలిక ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఫోక్సో, ఎస్సీ ఎస్టీ అత్యాచార చట్టం కింద కేసు నమోదు చేసి ధర్మవరం డిఎస్పి రామగిరి సీఐ పర్యవేక్షణలో పోలీసు బృందాలు ఆరుగురు నిందితులను అరెస్టు చేసినట్లు తెలియజేశారు. మిగిలిన నిందితులను కూడా అతి




త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. మండల కేంద్రానికి 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈ గ్రామంలో మహిళలపై జరిగే నేరాలకు సంబంధించి ఎటువంటి శిక్షలు అమలులో ఉన్నాయో అవగాహన కల్పిస్తామన్నారు. డయల్ 100, శక్తి యాప్ పై ప్రజల్లో అవగాహన పెంచుతామన్నారు. బాలిక ఎనిమిదవ తరగతి చదువుతున్నప్పుడు సహ విద్యార్థి కూడా లైంగిక దాడికి పాల్పడినట్లు తేలిందన్నారు. సామాజికంగా ఆర్థికంగా బాలిక కుటుంబం వెనుకబడి ఉండడం వల్ల నిందితులు ఆమెను భయభ్రాంతులకు గురి చేసినట్లు తెలుస్తోందన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బాలికకు చికిత్స అందించి అన్ని శాఖల అధికారుల సమన్వయంతో ఆమె కుటుంబానికి పునరావాసం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు.

# యోగాంధ్రను విజయవంతం చేయాలి : కలెక్టర్

పుట్టపర్తి. మేజర్ న్యూస్: 2047 సంవత్సరం నాటికి ఆరోగ్యకరమైన,సంపన్నమైన సంతోషకరమైన, ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దడమే రాష్ట్రప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ తెలిపారు. 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయం యోగాంధ్ర అవగాహన మహా ర్యాలీ ని జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్, ఎస్పీ రత్న సంయుక్తంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గత మే నెల 21 నుండి జూన్ 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం వరకు జిల్లాలోని పుట్టపర్తి, లేపాక్షి, కదిరి, ధర్మవరం ప్రాంతాలలో పర్యాటక యోగ మాసోత్సవాల కార్యక్రమాలు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. నిష్ణాతులైన యోగా శిక్షకుల ఆధ్వర్యంలో యోగాసనాలు ప్రతిరోజు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల నుండి స్పందన లభిస్తోందని కలెక్టర్ తెలిపారు. సమాజంలోని ప్రతి ఒక్కరు ఇదే స్ఫూర్తితో రానున్న ప్రపంచ యోగా దినోత్సవంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రముఖ ఆధ్యాత్మిక




పర్యాటక కేంద్రమైన పుట్టపర్తితో పాటు కదిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, లేపాక్షి లోని వీరభద్ర స్వామి, నంది విగ్రహం పర్యాటక ప్రాంతం వద్ద కార్యక్రమాలు జరిగాయని కలెక్టర్ తెలిపారు. యోగా వల్ల మానసిక ప్రశాంతత సాధ్యమవుతుందన్నారు. ప్రతి కుటుంబంలోని ప్రతి మనిషి కనీసం ఒక గంట సమయాన్ని యోగా కోసం కేటాయిస్తే ఎలాంటి అనారోగ్యాలకు గురికాకుండా ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. యోగాను జీవితంలో ఒక భాగంగా అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. జూన్ 13న ధర్మవరంలో బ్యాంకర్లు, ఉద్యోగులు పెద్ద ఎత్తున యోగా కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా మండల స్థాయి నుంచి సచివాలయ స్థాయి వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగిందని స్వచ్ఛందంగా ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా భాగస్వాములు అవుతున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. విశాఖపట్నంలో జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రధాని మోదీపాల్గొనడంజరుగుతుందని అదే రోజున జిల్లాలో కూడా పెద్ద ఎత్తున యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

అంతకుముందు జిల్లా ఎస్పీ రత్న మాట్లాడుతూ యోగాంధ్ర మాసోత్సవాల భాగంగా జరిగే కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయంతో చేయాలన్నారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండే అవకాశం ఉంటుందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు యోగాను అలవాటు చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. పుట్టపర్తి హనుమాన్ దేవాలయం నుండి బయలుదేరిన యోగా మహా ర్యాలీ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగింది. అలాగే చిత్రావతి రహదారిలో యోగా ప్రాధాన్యతపై వ్యాస రచనల పోటీలు నిర్వహించారు.

# వాటర్ ప్లాంట్లను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణంలోని పురపాలక పరిధిలో ఉన్న వాటర్ ప్లాంట్లను మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి సోమవారం ప్రారంభించారు. అలాగే ప్రతిరోజు వాటర్ ప్లాంట్ పరిశుభ్రంగా ఉండాలని ప్లాంట్ నిర్వాహకులకు, అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో13 వాటర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. వీటి ఏర్పాటు లో కోటి రూపాయలు వరకు పెద్ద స్కాం జరిగిందని ఆరోపించారు. అలాగే కొన్ని వాటర్ ప్లాంట్లలో సామాగ్రి కనిపించడం లేదని, సంబంధిత వ్యక్తులపై కేసు కూడా పెట్టడం జరిగిందన్నారు. ఈ నిరుపయోగంగా ఉన్న వాటర్ ప్లాంట్ల ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని శుద్ధ జలం అందించాలనే లక్ష్యంతోశుద్ధ జలం రూ. 10 లక్షల వ్యయంతో మరమత్తులు చేయించి స్వచ్ఛంద సంస్థలకు అప్పగించడం జరిగింది.కేవలం 5 రూపాయలు తో పట్టణ ప్రజలు శుద్ధ జలం ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ, వైస్ చైర్మన్లు తలారి అరుణకుమారి, షేక్షావలి, టిడిపి కౌన్సిలర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు



పాల్గొన్నారు.

### వాటర్ ప్లాంట్లకు ఐ.ఎస్.ఓ సర్టిఫికెట్ తప్పనిసరి..

### – అనుమతులు లేని వాటర్ ప్లాంట్లను మూసివేస్తాం – జేసీ

పట్టణంలో ఉన్న మినరల్ వాటర్ ప్లాంట్లకు ఐ.ఎస్.ఓ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని మునిసిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన సోమవారం అనుమతులు లేని వాటర్ ప్లాంట్లపై స్పందించారు. తన నివాసంలో మాట్లాడుతూ తాడిపత్రిలో ఉన్న ఎ ఒక్క వాటర్ ప్లాంట్ కూడా ఐ.ఎస్.ఓ సర్టిఫికెట్ లేదని, నోటీస్ కూడా పంపడం జరిగింది అని అన్నారు. ఈ అనుమతులు లేని వాటర్ ప్లాంట్ల తో ప్రజలు అనారోగ్యాన్ని కొని తెచ్చుకుంటున్నారని అన్నారు. వాటర్ ప్లాంట్ల తనిఖీ కోసం పై అధికారులకు కూడా సమాచారం ఇవ్వడం జరిగిందన్నారు. ఒక నెల గడువు లోపల ఐ.ఎస్.ఓ సర్టిఫికెట్ అనుమతులు తెచ్చుకోవాలని లేదంటే ప్లాంట్ మూసివేస్తామని హెచ్చరించారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కళ్యాణదుర్గం, శెట్టూరు, కుందుర్పి,
కంబదూరు



# ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకండి : ఎస్పీ

పుట్టపర్తి క్రైమ్ మేజర్ న్యూస్: శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక " కార్యక్రమానికి 80,, పిటీషన్లు వచ్చాయి. జిల్లా నలమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, రస్తా వివాదాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ–ఆస్థి వివాదాలు, తదితర సమస్యలపై ఫిర్యాదుదారులు స్వేచ్ఛగా విన్నవించుకున్నారు. సదరు సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. సదరు పిటీషన్లపై తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని సూచించారు. వికలాంగులు, వృద్ధులు, మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు డీఎస్పీలు విజయకుమార్, ఆదినారాయణ , లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# విత్తన వేరుశనగను రైతులు సద్వినియోగం చేసుకోండి



**రాప్తాడు మేజర్ న్యూస్ :** ప్రభుత్వం రాయితీతో అందించే విత్తన వేరుశనగను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల కన్వీనర్ పంపు కొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు అన్నారు . సోమవారం మండలంలోని అన్ని పంచాయతీల్లో రైతు సేవా కేంద్రాల వద్ద విత్తన వేరుశనగ పంపిణీ కార్యక్రమాన్ని అధికారులు , ప్రజాప్రతినిధులు ప్రారంభించారు . ముందుగా మండల కేంద్రంలో వ్యవసాయ అధికారి శ్రీవాణి , కన్వీనర్ పంపు కొండప్ప ,ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు ఆధ్వర్యంలో రైతులకు విత్తన వేరుశనగను అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఏడాది వర్షాలు ముందుగానే కురుస్తున్నాయని రైతులు విత్తన వేరుశనగను సిద్ధం చేసుకోవాలన్నారు. బహిరంగ మార్కెట్లో కంటే నాణ్యమైన విత్తనం వేరుశనగ ప్రభుత్వం రాయతీ రూపంలో అందిస్తున్నదని ఈ అవకాశాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అంతేకాకుండా విత్తన వేరుశనగ నాసిరకంగా ఉంటే వెంటనే రైతు సేవ కేంద్రాలకు తిరిగి తెచ్చి ఇవ్వాలని రైతులకు సూచించారు ప్రజలకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ శాఖ సిబ్బంది అందుబాటులో ఉండాలని సూచించారు .ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గంగలకుంట కిష్ట , సర్పంచులు సాకే తిరుపాల్, బండి ఉజ్జినప్ప , నరేష్ , తెదేపా నాయకులు సాకే నారాయణస్వామి ,కోటి, లక్ష్మన్న , తలారి శివ ,వ్యవసాయ శాఖ సిబ్బంది రంజిత ,సోనీ ,శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు .

# అర్హులైన కార్మికులకు నూతన ఇళ్ల పట్టాలు ఇవ్వాలి

-అన్యక్రాంతం చేసిన వారిపై 420 కేసులు నమోదు చేయాలి...

-సిపిఐ నాయకులు మధు, రమణ,రవికుమార్



**ధర్మవరం మేజర్ న్యూస్:** అర్హులైన ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రికల్స్ కార్మికులందరికీ ఇంటి పట్టాలిచ్చి ఆదుకోవాలని సిపిఐ నాయకులు ముసుగు మధు, రమణ రవికుమార్ లు డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో 650-2,సర్వే నెంబర్ లో ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మికులలో పట్టాలు ఇవ్వకుండా అనర్హులైన వారందరికీ పట్టాలు ఇచ్చి అర్హులైన కార్మికుల్ని రోడ్డున పడేశారు. అర్హులందరికీ ఇంటి పట్టాలు ఇవ్వడంలో భాగంగా అక్రమ నిర్మాణాలను తొలగించి అందుకు బాధ్యులైన వారిపై 420 కేసు నమోదు చేయాలని వారు పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆర్డిఓ మహేష్, తాసిల్దార్ నటరాజులకు వేరువేరుగా వినతి పత్రాలు అందజేశారు. గత మూడు నెలలుగా ధర్మవరం పట్టణంలో 650-2,సర్వే నెంబర్ లో జరిగిన అవినీతి అక్రమాలపై విచారణ చేపట్టాలని రెవెన్యూ అధికారులను కోరడం జరిగిందన్నారు. ర్యాలీలు ధర్నాలు అనేక ఉద్యమాలు చేసిన ఫలిత మే ఈరోజు రెవెన్యూ అధికారులు స్పందించి కార్మికుల దగ్గరకు వచ్చి మీ న్యాయమైన డిమాండ్లు నెరవేరుస్తామని, 650-2 సర్వే నెంబర్ లో అనర్హులైన 75 మంది పట్టాలను రద్దు చేయడం జరిగిందన్నారు. రద్దు చేసిన అక్రమ నిర్మాణాలు జరిగాయని వాటిని కూల్చివేసి అర్హులను వారికి అందులో పట్టాలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమం లో%ుూా% చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటస్వామి, యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సకల రాజా, నంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్స్ కార్మిక సంఘం అధ్యక్షులు గోవిందరాజు, కార్యదర్శి అన్నం లక్ష్మీనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆంజనేయులు, తాజుద్దీన్, రామసుబ్బయ్య,రామకృష్ణ, సురేంద్ర,నాగేంద్ర,చిన్న, పీరా, జనార్ధన్, మహిళా సమైక్య లీడర్స్ లింగమ్మ,ఈరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# తొగట కులస్తుల
# అభివృద్ధి మా లక్ష్యం

- అధ్యక్షులు గుద్దుటి రాము



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని తొగట కులస్తుల అభివృద్ధి తొగట వీర క్షత్రియ సంఘం అధ్యక్షులు గుద్దుటి రాము, కార్యదర్శి గుండా పుల్లయ్య, కోశాధికారి గన్నె వెంకటేశులు తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని తొగట వీర క్షత్రియ కళ్యాణ మండపములో పదవ తరగతి పరీక్షా ఫలితాలలో అధిక మార్కులు సాధించి ప్రతిభ ఘనపరిచిన తొమ్మిది మంది విద్యార్థులైన యు. ఓబులేసు, దాసరి అక్షయ, పరిసే లక్ష్మి, జి రామ్ చరణ్, చింతా జస్విన్, సి.లక్ష్మీ నరసింహులు, కండ్లపల్లి వైష్ణ సహస్ర, పి చైతన్య కుమార్ అను విద్యార్థులకు ఒక్కొక్కరికి 5000 రూపాయలు చొప్పున నగదు పురస్కారంతో పాటు, మెమెంటోళ్లను అందజేశారు. అందజేశారు. అనంతరం అధ్యక్షులు గుద్దుటి రాము, పుల్లయ్య, తొగట వీర క్షత్రియ సంఘం కమిటీ వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇటువంటి కార్యక్రమాన్ని మన కుల సంఘం తరఫున నిర్వహించడం మాకెంతో సంతోషంగా ఉందని తెలిపారు. అంతేకాకుండా మన కులస్తులకు చదువుకొరకు పేదరికం అడ్డుకారాదన్న ఉద్దేశంతోనే సంఘం తరఫున ఈ నగదు పురస్కారం అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు కూడా ఆడ, మగఅని తేడా లేకుండా తమ పిల్లలకు చదువు పట్ల ఎక్కువ ఆసక్తి చూపి ఉన్నత స్థాయికి తీసుకొని వెళ్లాలని తెలిపారు. అనంతరం తల్లిదండ్రులు కమిటీకి కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పరిసే సుధాకర్, తొగట వీర కళ్యాణ క్షత్రియ సంగం కోశాధికారి గన్నె వెంకటేశులు, పట్టణ ప్రముఖులు దాసరి వెంకటేశులు (చిట్టి), బంధనాదం ప్రకాష్, లింగం చంద్రశేఖర్, కమిటీ సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ నిధులు వెంటనే విడుదల చేయాలి



**రాప్తాడు మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం వెంటనే రైతులకు అన్నదాతా సుఖీభవ పథకం ద్వారా రూ. 20వేలను వెంటనే అందించాలని రైతు సంఘం నాయకులు చలపతి దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద రైతు సంఘం నాయకుల ఆధ్వర్యంలో రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు అనంతరం తాసిల్దార్ విజయ కుమారికి వినతి పత్రాన్ని అందించారు . ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

## నేడు, రేపు మంత్రి
# సత్య కుమార్ యాదవ్ పర్యటన



**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రివర్యులు సత్య కుమార్ యాదవ్ మంగళవారం నుంచి రెండు రోజులపాటు ధర్మవరం నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేపట్టనున్నారు. మంగళవారం ఉదయం 10:30 గంటలకు తాడిమర్రి మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన తహశీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభిస్తారు. 11:30 నిమిషాలకు అదే మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన పబ్లిక్ హెల్త్ యూనిట్ బ్లాక్ ప్రారంభిస్తారు.మధ్యాహ్నం 12:30 నిమిషాలకు అనంతపురం యెర్రా ఇంటర్నేషనల్ స్కూల్ ఏర్పాటుచేసిన అభయస వర్గం సమావేశంలో పాల్గొంటారు.బుధవారం ఉదయం 6:30 నిమిషాలకు ధర్మవరం కాలేజ్ గ్రౌండ్ లో యోగా కార్యక్రమంలో పాల్గొంటారు.ఉదయం 11:30 నిమిషాలకు గొట్లూరు గ్రామంలో వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొంటారు.మధ్యాహ్నం 1:00 గంటకు ఎన్డీఏ కార్యాలయంలో అందుబాటులో ఉంటారు. మంత్రి పర్యటనను విజయవంతం చేయాలని బిజెపి నాయకులు కోరారు.

# షైనింగ్ స్టార్ విద్యార్థుల ప్రోత్సాహాలను అందుకున్న నసనకోట గురుకుల విద్యార్థులు



**రామగిరి మేజర్ న్యూస్:** టెన్త్ విద్యార్థులను అన్ని విధాలుగా ప్రోత్సహించడానికి నిర్వహించిన షైనింగ్ స్టార్స్ విద్యార్థుల ప్రోత్సాహకాలను రామగిరి మండలానికి చెందిన నసనకోట మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు శ్వేత, శుభశ్రీ లు అందుకున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అమీనా బేగం తెలిపారు. ప్రిన్సిపాల్ అమీనా బేగం మాట్లాడుతూ సోమవారం సత్యసాయి జిల్లాలో జరిగిన షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో పుట్టపర్తి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ చేతుల మీదుగా షైనింగ్ స్టార్స్ ప్రోత్సాహకాలను మా పాఠశాల విద్యార్థులు అందుకోవడం జరిగిందని, ఇది చాలా ఆనందదాయక విషయమని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అమీనా బేగం సంతోషాన్ని వ్యక్తం చేశారు. షైనింగ్ స్టార్స్ గా ఎంపికైన విద్యార్థులకు సర్టిఫికెట్, మెడల్ 20,000 రూపాయలను చెక్కు రూపంలో అందజేసినట్లు ఆమె తెలిపారు .ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ అమీనా బేగం అభినందించారు.

## కన్నుల పండువగా
# కాశీ విశ్వనాథ స్వామి పల్లకి సేవ



**ధర్మవరం మేజర్ న్యూస్:** పట్టణంలోని శ్రీ కాశీ విశాలాక్షి సహిత శ్రీ కాశీ విశ్వనాథ స్వామి దేవస్థానం నందు సోమవారం సాయంత్రం ఉయ్యాలోత్సవం పల్లకి సేవ నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కైప ద్వారకనాథ్ శర్మ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం 7. 00 గంటలకు శివ భక్తాదుల మధ్య ఉయ్యాలోత్సవంతో పాటు పల్లకి సేవ వంటి కార్యక్రమాలు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు అర్చకులు తెలిపారు. పల్లకి సేవ ఉత్సవానికి ఉభయ సేవ కర్తలుగా శ్రీ మాకం శ్రీనివాసులు వీరి ధర్మపత్ని మాకం హరిణి కుమార్తె సత్య ప్రజ్ఞ వీరి కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు అర్చకులు తెలిపారు. పట్టణంలోని అమ్మవారి స్వామి వారి భక్తులందరూ ఈ మహోన్నతమైన కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వహకులు కోరారు. ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయడానికి దేవాలయ శివ భక్తాదులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# యోగాతో జీవితకాలం పెంచుకోవచ్చు..



**శింగనమల,మేజర్ న్యూస్ :** ప్రతిరోజు యోగా చేయటం వలన మనిషి జీవిత కాలం పెరుగుతుందని ఎంపీడీఓ భాస్కర్ తెలియజేశారు. శింగనమల మండలంలో యోగాంధ్ర సంబంధించి మండల స్థాయి అధికారులతో యోగా ఆంధ్ర ర్యాలీ నిర్వహించారు.ముఖ్య అతిధిగా రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ య.ఆదినారాయణ పాల్గొనడం జరిగింది.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి శ్రీరామాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏంపీడీఓ భాస్కర్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతిలో భాగమైన యోగా విశిష్టతను విశ్వవ్యాప్తం తెలియజేయడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలియజేస్తూ అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యోగా పై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డైరెక్టర్ ఆదినారాయణ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ప్రతి ఒక్క వ్యక్తి యోగ పై అవగాహన కలిగి ఉండాలని అన్నారు.మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని, ప్రతిరోజు నిత్యవసరంగా ఒక గంట పాటు ఏదో ఒక వ్యాయామం చేయాలని, ఇప్పటి కంప్యూటర్ కాలంలో ప్రతి మనిషి కూడా బిజీ బిజీ గా ఉండటంతో మనశ్శాంతి లేకుండా ఒత్తిడికి లోనై అనేక రకాల జబ్బులకు లోనవుతున్నారని తెలిపారు. ఇటువంటి వ్యక్తులకు యోగానే పరిష్కారమని, యోగా, ధ్యానం వలన మనిషికి ప్రశాంతత ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు,కూటమి నాయకులు, ఉపాధిహామి సిబ్బంది, ఐసిడియస్ అధికారులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యోగా తరగతులకు పాఠశాలలో అనుమతి ఇవ్వలేదని శిక్షకుల ఆవేదన



**కూడేరు మేజర్ న్యూస్:–** కూడేరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా శిక్షణ తరగతులకు పాఠశాల అనుమతి ఇవ్వలేదని కుడేరు కు చెందిన యోగా శిక్షకులు ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ఆదేశాల మేరకు యోగ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ యోగ అభ్యసించడం వలన ఆరోగ్యం మరియుమానసిక ఒత్తిడి తగ్గి మనసు ఆహ్లాదకరంగా ఉండడం కోసం ప్రతి ఒక్కరు యోగ చేయాలని కోరుతూ కూడేరు గ్రామంలో హెడ్మాస్టర్ గారిని యోగా శిక్షణ కొరకు పరిమిషన్ అడిగిన,మాకు సంబంధం లేదు అనంతపురం వెళ్లి డి ఈఓ గారితో పర్మిషన్ లెటర్ తెమ్మని చెప్పారు.డి ఈఓ ని కలిసి పర్మిషన్ అడిగితే నా పర్మిషన్ లెటర్ మీ స్కూల్లో చేసుకోవడానికి ఎందుకు అని నవ్వి ఆయన అవసరం లేదు మీరే అక్కడ మాట్లాడుకోండి అని చెప్పారు హెడ్మాస్టర్ గారు ఇటువంటి విషయాలలో జోక్యం చేసుకొని యోగ సెంటర్కు పర్మిషన్ ఇవ్వాలని స్కూల్ సెలవు దినములలో మాత్రమే పర్మిషన్ ఇవ్వమని కోరిన ఇవ్వలేదు అని యోగా శిక్షకులు ఆషారాణి ఆవేదన వ్యక్తం చేశారు.

# మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు న్యాయం చేయండి

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని నగరపాలక సంస్థ కమీషనర్ బాలస్వామి,అడిషనల్ కమీషనర్ పావనీలకు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సోమవారం వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ మాట్లాడుతూ మున్సిపాలిటీల పరిధిలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ కార్మికుల జీవితాలు రోజురోజుకు అధ్వాన్నంగా మారుతున్నాయన్నారు. మున్సిపాలిటీలో పని చేస్తున్న పారిశుధ్య కార్మికులకు రూ .21 వేలు వేతనం ఇస్తుంటే ఇంజనీరింగ్ కార్మికులకు మాత్రం రూ .15 వేలు మాత్రమే ఇస్తున్నారన్నారు.6 సం,,ల కిందటి వరకూ సమానంగా ఉన్న వేతనాన్ని పోయిన ప్రభుత్వం విధానాలు మార్చి ఇంజనీరింగ్ కార్మికులకు అన్యాయం చేసిందన్నారు.కనీసం సంక్షేమ పథకాలు కూడా ఇవ్వడం లేదన్నారు.అనేక మార్లు అధికారులు,ప్రజాప్రతినిధులు దృష్టికి తీసుకుపోయినా పలితం లేకుండా పోయిందని రాష్ట్ర రాజధాని స్థాయిలో చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నారు.ఇప్పటికైనా ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని లేని పక్షంలో దశలవారీ ఉద్యమానికి సిద్ధమవుతున్నామన్నారు,ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు,మున్సిపల్ యూనియన్ జిల్లా కోశాధికారి వేణుగోపాల్,జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, నాయకులు ప్రసాద్,రఫీ,సాయి,అసేన్,నాగరాజు పాల్గొన్నారు.

## తన్మయిని హంతకులను
# కఠినంగా శిక్షించాలి..

**గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్** అనంతపురం రామకృష్ణ కాలనీకి చెందిన ఎరుకల లక్ష్మీపతి, అరుణ దంపతుల కుమార్తె ఎరుకల తన్మయి (19) అనే బాలికను అతికిరాతకంగా హతమార్చిన హంతకులను కఠినంగా శిక్షించాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, ఆదివాసి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, పెద్దన్న, వెంకటేష్ నాయక్, శ్రీని నాయక్ లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయులు సమావేశంలో వారు మాట్లాడారు. మృతురాలు కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షలు ఎక్స్రేషియా చెల్లించాలని, అలాగే కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని తన్మయి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.




## ఘనంగా యోగా దినోత్సవం



**నల్లమాడ, మేజర్ న్యూస్** :అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని సోమవారం మండలంలోని అన్ని గ్రామాల్లో యోగా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా నే పురవీధులలో ర్యాలీ నిర్వహించి, పలువురు వక్తలు యోగ యొక్క విశిష్టతను వివరించారు. మనిషి ఆరోగ్యంగా జీవించాలంటే యోగ ఎంతో ముఖ్యమన్నారు. యోగ ప్రతి రోజు, క్రమం తప్పకుండా నిర్వహిస్తే బిపి , షుగర్లు దూరమవు తాయన్నారు. అందుకోసం ప్రతిరోజు యోగా చేస్తే దీర్ఘకాలిక జబ్బులకు దూరమవు తాయన్నారు. మానసికంగా, శారీరకంగా, ప్రశాంతంగా ఉండాలంటే యోగా ముఖ్యం అన్నారు. బస్టాండ్ సర్కిల్లో మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రంగ నాయకులు, ఎంపీడీవో ఆజాద్, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది రామాంజనేయులు, రామచంద్ర, సచివాలయ ఉద్యోగులు, నాయకులు నాగభూషణం నాయుడు, కోట్ల మంజు రెడ్డి రెడ్డి, పాల అంజనమ్మ, ఎం. నరసింహులు, బి కె మంజునాథ రెడ్డి, డి హనుమంత రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ యోగ పై అవగాహన కలిగి ఉండాలి

**- యోగ పై అవగాహన ర్యాలీ**
**- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పెనాయక్, కుదేరు ఎంపీడీవో కుల్లాయి స్వామి**



**కూడేరు మేజర్ న్యూస్ :–** కూడేరు మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో యోగాంధ్ర పై అవగాహన ర్యాలీ ని సోమవారం ఎంపీడీవో కుల్లాయి స్వామి ఎంపీడీవో కార్యాలయం నుంచి తహసిల్దార్ ఆఫీస్ వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కుల్లాయి స్వామి మాట్లాడుతూ.. ఈనెల 21వ తారీకున జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగ పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ఉద్దేశంతో ప్రభుత్వ ఆదేశాల మేరకు అవగాహన ర్యాలీని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీ ద్వారా ప్రజలకు ప్రతి ఒక్కరికి యోగ అవగాహన కల్పిస్తామని తెలిపారు. ప్రతి ఒక్కరు యోగా ను ప్రాక్టీస్ చేయాలి అని తెలిపారు . ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ తిప్పే నాయక్, డిపిఓ నాగరాజురావు, ఐసిడిసి సిడిపిఓ శ్రీదేవి, ఈఓఆర్డి రాధాకృష్ణ, డిప్యూటీ తాసిల్దార్ సూర్యప్రతాప్ యాదవ్, ఆర్ డబ్ల్యు ఎస్ నాగ దివ్య, సచివాల సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, పాల్గొన్నారు.

## గిరిజన విద్యార్థినిని హత్య చేసిన
# నిందితులను కఠినంగా శిక్షించాలి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** గిరిజన విద్యార్థిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సోమవారం కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా అధికారులకు జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎల్లన్న వినతి పత అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూడేరు మండలం మండలంలో మణిపాల్ స్కూల్ వెనుక ఒక గిరిజన యువతని కొంతమంది దుండగులు ముఖంపై యాసిడ్ పోసి హత్య చేశారని, ఈ దారుణమైన సంఘటన ఇటీవల కాలంలో దళిత, గిరిజన యువతలను టార్గెట్ చేస్తూ అత్యాచారాలు చేస్తూ క్రూరంగా చంపడం జరుగుతుందన్నారు. ప్రభుత్వము ఇలాంటి చర్యలను అడ్డుకొని వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసులు ఫిర్యాదు చేసిన నిర్లక్ష్యంగా విధులు నిర్వహిస్తూ మిస్సింగ్ కేసు కింద కేసులు నమోదు చేస్తున్నారు. తన్మయ అనే అమ్మాయిని చంపిన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీనుగా రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షులు రామచంద్ర , కూడేరు లక్ష్మన్న ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధిపై అవగాహన



**తనకల్లు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని టి. సదుం గ్రామంలో సోమవారం క్షయ ముక్తభారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కొక్కంటి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ధర్మరాజు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా టీబి యూనిట్ సూపర్వైజర్ అక్కయ్య మాట్లాడుతూ క్షయ వ్యాధి షుగర్ ఎక్కు వగా ఉన్నవారికి రెండు వారాల కన్నా ఎక్కువ దగ్గు ఉన్నవారికి బరువు తగ్గుతున్న వారికి ఆకలి మందగించిన వారికి రాత్రి వేళల్లో జ్వరం రావడం పొగాకు ఆల్కహాల్ తాగునివారికి గర్భవతులు, చిన్న పిల్లలకు వ్యాధి నిరోధక శక్తి తక్కువగా ఉండడం వలన క్షయ వ్యాధి వస్తుందని తెలిపారు. సరైన సమయంలో వైద్యం చేయించు కొని సరైన పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఈ వ్యాధి నివారించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ సూర్య నారాయణ రెడ్డి, ఆరోగ్య సిబ్బంది కల్పన, ముసల్ రెడ్డి, దేశనాయక్, కళావతి జయలక్ష్మి ఆశా కార్యకర్తలు నహీన, శ్రీలక్ష్మి, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విజన్ డాక్యుమెంట్ జిల్లా యూనిట్ ప్రారంభం..



పుట్టపర్తి, మేజర్ న్యూస్: స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ జిల్లా యూనిట్‌ను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ప్రారంభించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా ముఖ్య ప్రణాళికాశాఖ కార్యాలయం వద్ద ఈ యూనిట్‌ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ కు అనుగుణంగా, స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ సాధించేందుకు అన్ని నియోజకవర్గాల్లో యూనిట్ కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే జిల్లా, నియోజకవర్గ, మండల, సచివాలయ స్థాయి విజన్ డాక్యుమెంట్లు రూపొందించామని చెప్పారు. రానున్న ఈ ఐదేళ్లలో సాధించే అభివృద్ధితోపాటు, 2047 నాటికి సాధించాల్సిన అభివృద్ధిని కూడా ఈ డాక్యుమెంట్లలో పొందుపరచడం జరిగిందన్నారు. ప్రజల తలసరి ఆదాయాన్ని పెంచడం, ఉద్యోగాలను ఇవ్వడం, మౌలిక వసతులను కల్పించడం, అభివృద్ధి తదితర అంశాలు ఈ యాక్షన్ ప్లాన్‌లో ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి విజనరీ ముఖ్యమంత్రిగా పేరుందని, ఆయన రూపొందించిన విజన్ ప్లాన్ భవిష్యత్తులో గొప్ప ఫలితాలను ఇస్తుందన్నారు. ఏడాదిలోనే దీనికి పునాది పడిందని, ప్రతీ నియోజకవర్గానికీ ఐదుగురు సభ్యుల బృందాన్ని కూడా నియమించామన్నారు. అసమానతలను తొలగించేందుకు పి4 విధానం ఒక మార్గమని అన్నారు.

## విద్య పేరుతో కార్పొరేట్ విద్యా సంస్థల దోపిడిని అరికట్టాలి

### - ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పూజారి చెన్నకేశవులు



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం జిల్లాలో అనుమతులు లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య విద్యాసంస్థలను సీజ్ చేయాలని,నారాయణ,భాష్యం, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ లాంటి కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీ అరికట్టాలని సోమవారం అనంతపురం కలెక్టరేట్ వద్ద దళిత సంఘాల నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు పూజారి చెన్నకేశవులు మాట్లాడుతూ జిల్లాలో శ్రీ చైతన్య విద్యాసంస్థలు విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షల రూపాయలు దండుకుంటున్న జిల్లా విద్యాశాఖ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడానికి కూడా భయపడుతున్నారని మండిపడ్డారు.నిబంధనలకు విరుద్ధంగా అనుమతులు లేకుండా విద్యాసంస్థలు నడుపుతున్నారని మండిపడ్డారు. శ్రీ చైతన్య విద్యాసంస్థలలో విద్యార్థులకు రకరకాల గ్రూపులు టెక్నో, సి బ్యాచ్ ,ఐకాన్ ,ఐపీఎల్ అనేక రకాల గ్రూపులు ఏర్పాటు చేసుకొని లక్షల రూపాయలు ఫీజులు పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి దండుకుంటున్నారన్నారు. పుస్తకాల పేర్లతో వేల రూపాయలు వసూలు చేస్తూ విద్యాసంస్థల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని నిబంధన ఉన్నప్పటికీ తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి వేల రూపాయలు దండుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు శ్రీ చైతన్య విద్యా సంస్థల దోపిడిని అడ్డుకట్టు వేయకపోతే జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కే పి నారాయణస్వామి, ఎమ్మార్పీఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బండారు చంద్ర,ఎమ్మార్పియస్ మన్నల పక్కీరప్ప, నల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

## రూ.25లక్షలతో తాగునీటి పైప్లైన్‌కు భూమి పూజ

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ఆదేశాలతో హిందూపురం పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం పలు వార్డుల్లో నీటి పైప్లైన్ సమస్య ఉండడంతో సమస్య పరిష్కారం కోసం 25 లక్షల రూపాయలతో పైప్ లైన్ ఏర్పాటు చేయుచున్నారు. ఈ సందర్భంగా 14వ వార్డు హౌసింగ్ బోర్డ్ నందు భూమి పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్ సీనియర్ నాయకులు నాగరాజులు మాట్లాడుతూ పట్టణంలో త్రాగునీటి సమస్య కోసం పైప్లైన్ ఏర్పాటు చేయనున్నామని శాసనసభ్యులు పద్మభూషణ్ బాలకృష్ణ సహకారం చొరవతో పట్టణానికి 176 కోట్ల రూపాయలతో నూతన పైపులైను ఓవర్ హెడ్ ట్యాంకులు త్వరలోనే నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. అదేవిధంగా రోడ్ల డ్రైనేజీల నిర్మాణ పనులు కూడా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఏఈ జనార్ధన్ స్థానిక నాయకులు చలపతి లింగారెడ్డి కాలవ రఘు, రాజేష్ బసప్ప సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి

### -ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు -మండల కేంద్రంలో యోగాంధ్ర ర్యాలీ

రాప్తాడు మేజర్ న్యూస్ : యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని.. యోగా ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. యోగాంధ్ర-2025 కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ కేంద్రంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భంగా ఎంపీడీఓ కార్యాలయం నుంచి మండల కేంద్రంలోని ప్రధాన వీధుల మీదుగా ఈ ర్యాలీ సాగింది. ఈకార్యక్రమంలో అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నెల రోజులపాటు యోగాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఇటీవల చాలా మంది సరైన వ్యాయమం లేక అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. కనీసం రోజులో అరగంట పాటు యోగా చేయడం వలన ఎంతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం ఉంటుందన్నారు. యోగా అన్నది కేవలం పట్టణాల్లో వినిపిస్తుంటుందని.. కానీ గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించి యోగాతో ఆరోగ్యాన్ని కాపాడుకునేలా చేసేలే ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాలు చేయాలని ఆదేశించారన్నారు. విద్యార్థుల దగ్గర నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి యోగా దైనందిన కార్యక్రమం కావాలని



ఎమ్మెల్యే సునీత అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రామ్మోహన్ , ఎంపీడీవో విజయలక్ష్మి , తాసిల్దార్ విజయకుమారి, మండల కన్వీనర్ పంపుకొండప్ప ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, ఈఓ ఆర్ డి ఆనంద్ , మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కిష్ట ,గంగలకుంట రమణ, సర్పంచులు తిరుపాల్ ,సీనయ్య , ఉజ్జినప్ప, నరేష్ , నెట్టెం వెంకటేష్ ,మరోరు గోపాల్ ,డిష్ వెంకట్రామడు , కేశవ ,మార్కెట్ యార్డ్ డైరెక్టర్ స్వర్ణక్క , తలారి శివ , జూటూరు రామకృష్ణ , పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్ ,రమణారెడ్డి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థిని మృతికి కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

### - ఏఐడీఎస్ఓ ఏఐఎంఎస్ఎస్ డిమాండ్ - నగరంలోని టవర్ క్లాక్ వద్ద నిరసన

అనంతపురం, మేజర్ న్యూస్ : అనంతపురం నగరానికి చెందిన ఇంటర్ విద్యార్థిని తన్మయిని దారుణంగా హత్య చేసిన నేరస్తులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ ఆల్ ఇండియా మహిళా సాంస్కృతిక సంఘం మరియు ఆల్ ఇండియా డెమొక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ మహిళా, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నగరంలోని క్లాక్ టవర్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసన ప్రదర్శన ఉద్దేశించి ఏఐఎంఎస్ఎస్ నగర అధ్యక్షులు ఎం. గురులక్ష్మి మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థిని తన్మయిని దారుణంగా హత్య చేసిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మహిళలపై నేరాలు, అత్యాచారాలు ప్రతిరోజు, ప్రతి గంట, ప్రతి నిమిషం జరుగుతున్నాయని వీటిని అరికట్టడంలో ప్రభుత్వ , పోలీసుల వైఫల్యం ఉందన్నారు. మరోవైపు సమాజంలో మహిళలపై అత్యాచారాలు నేరాలకు కారణం నేడు విచ్చలవిడిగా అందుబాటులో ఉన్న మద్యం, మాదకద్రవ్యాలు, డ్రగ్స్ , ఇంటర్నెట్లో అశ్లీల వెబ్సైట్లు, అశ్లీల సినిమాలకు బానిసలైన యువత నేడు మహిళలపై నేరాలకు పాల్పడుతున్నారని అన్నారు. వీటిని నిషేధించడంలో ప్రభుత్వం వైఫల్యం ఉందన్నారు. ఏఐడీఎస్ఓ విద్యార్థి సంఘం నగర కార్యదర్శి చరణ్ తేజ్ మాట్లాడుతూ సమాజంలో నీతి నైతిక విలువలు రోజురోజుకు దిగజారుతున్నాయని , విద్యార్థుల్లో ఉన్నత నీతి నైతిక





విలువలు పెంపొందించడానికి రాజీలేని స్వాతంత్ర సమరయోధుల మరియు గొప్ప శాస్త్రవేత్తల జీవిత చరిత్రలను పాఠ్యాంశాల్లో చేర్చి బోధించాలన్నారు. అమ్మాయిలకు ఆత్మ రక్షణ కొరకు ప్రతి మహిళా కళాశాలల్లో విద్యార్థినులకు కరాటే శిక్షణ ఇప్పించాలని అన్నారు. మహిళలపై అత్యాచారాలకు నేరాలకు పాల్పడుతున్న నిందితులను త్వరగా గుర్తించి కఠినంగా శిక్షించే చర్యలు ప్రభుత్వం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎంఎస్ఎస్ నగర కార్యదర్శి పద్మావతి, నగర నాయకులు ప్రసూన, గౌతమి, ఏఐడీఎస్ఓ విద్యార్థి సంఘం నగర అధ్యక్షులు చరణ్ రాజ్, నగర నాయకులు చరణ్ దీప్, ఏఐడివైఓ యువజన సంఘం నాయకులు నీలకంఠ తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థ రక్తదాతలకు ప్రాణదాత సేవా పురస్కారాల ప్రదానం





అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఉమ్మడి అనంతపురం జిల్లాలో నిస్వార్థంగా సేవ చేస్తున్న రక్తదాతలు, స్వచ్ఛంద సేవా సంస్థలను నగరంలోని ఫ్రెండ్స్ హెల్త్ అండ్ ఎడ్యుకేషన్ సొసైటీ, ఆదరణ సేవా సమాజ్ ట్రస్ట్, సహృదయ సేవా సమితి ఆధ్వర్యంలో సోమవారం దాదాపు 75 మంది రక్తదాతలను గౌరవిస్తూ ప్రాణదాత సేవా పురస్కారం 2025 ను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా మానవతా కన్వీనర్ తరిమెల అమర్నాథ్ రెడ్డి , మానవత కో-కన్వీనర్ సలీం మాలిక్, మమతా కన్వీనర్ నవీన్, రెడ్ డ్రాప్ వ్యవస్థాపకులు టంగుటూరి రెహమాన్, కార్యక్రమం నిర్వాహకులు తాడిమర్రి లాల్ బాషా, చంద్రశేఖర్, బాలకృష్ణ, నిరంజన్ హాజరై రక్తదాతలకు పురస్కారాలను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్తదానంపై అవగాహన కలిగి ఉండాలని, రక్తదాన ఉద్యమంలో సైనికులుగా ముందుకు సాగాలని, స్వచ్ఛంద రక్త దాతలు పెరిగినప్పుడే రక్త కొరతను నివారించగల మని అతిథులు రక్తదాతలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రక్తదాతలు, సేవా సంస్థల నిర్వాహకులు పాల్గొన్నారు.

## నిర్వాసితులకు న్యాయం జరిగే వరకూ పనులు జరగనివ్వం - బాధిత రైతులు

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : ముదిగుబ్బ- పుట్టపర్తి జాతీయ రహదారి నిర్మాణం కారణంగా విలువైన భూములు కోల్పోతున్న రైతులకు స్థానిక మార్కెట్ ధర మేరకు పరిహారం ప్రక టించే వరకు ఎటువంటి రహదారి పనులు జరగనివ్వమని సోమవారం బాధ్యత రైతులు పనులను అడ్డుకున్నారు. తమ న్యాయ మైన డిమాండ్ పరిష్కరించాలంటూ గత 15 రోజులుగా ఆందోళనలు నిర్వహిస్తూ, ఉన్నతాధికారులకు వినతి పత్రాలు అందిస్తున్న, నేటికీ ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించక పోవడం దారుణమన్నారు. విలువైన భూములు కోల్పోవడం ద్వారా తాము భవిష్యత్తు కోల్పోతున్నామని తమ భవిష్యత్తుకు భరోసా కల్పించేలా నష్టపరిహారం అందించాలని వారి సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర అగ్రికల్చర్ రీసెర్చ్ కో కన్వీనర్ సోమల్ ప్రకాష్ నాయుడు, హనుమంతు, ప్రభాకర్ నాయుడు, విశ్వనాథ్, సనత్ కుమార్, రామ ముని, కుమార్, రఘు శాస్త్రి, నారాయణ స్వామి, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో యోగాంధ్ర ర్యాలీ

పరిగి మేజర్ న్యూస్: మండల కేంద్రంలో పంచాయతీ రాజ్ ఆధ్వర్యంలో సోమవారం ఎంపీడీవో కార్యాలయం నుంచి కెనరా బ్యాంకు పైడేటి సర్కిల్ వరకు ర్యాలీని ఎమ్మార్వో హసీనా సుల్తానా ఎంపీడీవో రెడప్ప పంచాయతీ కార్యదర్శి నారాయణ విజయ భాస్కర్ అరే సిద్దేశ్వర ఏవో అశ్వత్తప్ప అధికారులతో కలిసి ప్రారంభించారు. యోగాంధ్రబి2025 మహెూత్సవానికి కూటమి ప్రభుత్వం నాయకులు ఐసిడిఎస్ సూపర్వైజర్ నాగరాణి వెలుగు ఏపిఎం రామేశ్వర్ రెడ్డి తో కలిసి వడివడిగా అడుగులేస్తూ యోగాసనాల ఉపయోగాలను చాటి చెప్పారు. అనంతరం పంచాయతీ కార్యదర్శి నారాయణ మాట్లాడుతూ నెల రోజుల యోగాంధ్ర కార్యక్రమాల ద్వారా మన భారతీయ వారసత్వ సంపద యోగాను ప్రతిఒక్కరికీ చేరువచేసే గొప్ప ప్రయత్నం జరుగుతోందని. ఇందులో భాగంగా యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా మెగా యోగా ర్యాలీలు నిర్వహించినట్లు తెలిపారు.
భారతదేశంలో పుట్టిన యోగా నేడు విశ్వవ్యాప్తమవుతోందని నేడు



ఎన్నో దేశాల ప్రజలు తమ దినచర్యలో యోగాను భాగం చేసుకుంటున్నారన్నారు. ఒత్తిడి రహిత జీవిత ప్రయాణానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందన్న విషయాన్ని వివరిస్తూ తమ రోజువారీ జీవితంలో యోగాను భాగం చేసుకునేలా ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ బృహత్తర కార్యక్రమంలో మీడియా కూడా కీలకపాత్ర పోషిస్తోందని అన్నారు.



## బాలయ్య చొరవతో హిందూపురం అభివృద్ధి వైపు పయనిస్తుంది

### – స్వర్ణాంధ్ర విజన్ 2047 కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డి.ఈ. రమేష్

హిందూపురం మేజర్ న్యూస్:– పట్టణంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నందు ఎంపీడీవో సరస్వతి అధ్యక్షతన స్వర్ణాంధ్ర 2047 సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ డి. ఈ. రమేష్ కుమార్, కమిషనర్ సంఘం శ్రీనివాసులు, డిప్యూటీ తాసిల్దార్ మెయినుద్దీన్, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి స్వర్ణాంధ్ర విజన్ 2047 సంబంధించి హిందూపురం పట్టణ సమగ్ర అభివృద్ధి గురించి ప్రణాళికలు సిద్ధం చేస్తూ అన్ని శాఖల నుంచి ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని ఒక నివేదికల ద్వారా తయారు చేస్తున్నామన్నారు. శాసనసభ్యులు పద్మభూషణ్ నందమూరి బాలకృష్ణ చొరవతో ,కృషితో, పట్టణం ,గ్రామీణ ప్రాంతాలకు పెద్ద ఎత్తున నిధులు మంజూరు అవుతాయని తద్వారా హిందూపురం అభివృద్ధి, రోడ్లు ,కాలువలు, సుందరీకరణ, రోడ్డు వెడల్పులు ,పార్కుల అభివృద్ధి వంటి అభివృద్ధి కార్యక్రమాల్లో విజన్ 2047 దిశగా తీసుకెళ్లాలని అందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు భాగస్వాములై విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

## గొల్లపల్లి రిజర్వాయర్ వాటర్ వర్కర్స్ పెండింగ్‌లో ఉన్న ఏడు నెలల జీతాలు చెల్లించండి

### ఏఐటియుసి నాయకులు డిమాండ్



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హిందూపురం పట్టణంలోని మున్సిపల్ కమిషనర్ సంఘం శ్రీనివాసులను తన చాంబర్ లో కలిసి గొల్లపల్లి రిజర్వాయర్ వాటర్ వర్కర్స్ కు పెండింగ్లో ఉన్న ఏడు నెలల జీతాలు చెల్లించాలని ఏఐటియుసి నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి జిల్లా కోశాధికారి డీ.బాబు తాలూకా కార్యదర్శి మారుతి రెడ్డి మాట్లాడుతూ గత ఏడు నెలల నుండి గొల్లపల్లి రిజర్వాయర్ వాటర్ వర్కర్స్ కు జీతాలు లేక పస్తులు ఉంటున్నారని ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత లేదని, తమ కుటుంబాలు జీతాలు లేక గడవటం తీవ్ర కష్టతరమైందని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని కమిషనర్ వెంటనే జీతాలు చెల్లించాలని వినతి పత్రం ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి వాటర్ వర్కర్స్ యూనియన్ నాయకులు రమేష్, రాజశేఖర్ రెడ్డి, నారాయణప్ప, మంజు, లక్ష్మణ్, ఉమేష్, మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు నరేష్, ఏఐటీయూసీ తాలూకా ఉపాధ్యక్షుడు సమివుల్లా, సహాయ కార్యదర్శి నౌషాద్, నయాజుల్లా తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మినేని శ్రీనివాసరావు వ్యాఖ్యలు హేయమైనవి...

### – ఖండించిన జనసేన వీర మహిళలు

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : రాష్ట్ర రాజధాని అమరావతిపై విషం చిమ్ముతూ.. అక్కడి మహిళల పట్ల అసభ్యంగా మాట్లాడిన ఎడిటర్ కొమ్మినేని శ్రీనివాసరావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు జనసేన వీర మహిళలు అన్నారు. మహిళల పట్ల మర్యాద లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేస్తే జనసేన వీర మహిళలు బడిత పూజ చేస్తారని హెచ్చరించారు. పత్రిక కార్యాలయం ముట్టడిలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి జయమ్మ, శైలజ, మంజుల, శరణ్య, అనసూయ, సరిత, విమల, జయమ్మ, లత తదితరులు పాల్గొన్నారు.



## తన్మయి హత్యా నిందితులను కఠినంగా శిక్షించాలి

### –సిపిఎం ఆధ్వర్యంలో టవర్‌క్లాక్ వద్ద రాస్తారోకో

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:అనంతపురం నగరంలోని రామక్రిష్ణ కాలనీకి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని తన్మయిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి డిమాండ్ చేశారు. ఇంటర్ విద్యార్థిని గిరిజన తన్మయి హత్య, రామగిరిలో దళిత మైనర్ బాలిక పై అత్యాచార ఘటనలో నిందితులను శిక్షించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం అనంతపరం టవర్‌క్లాక్ సర్కిల్‌లో రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వరుసగా విద్యార్థినిలపై జరిగిన ఘటన కలిచి వేస్తోందన్నారు. రామగిరి మండలం, ఏడు గుర్రాల గ్రామంలో మైనర్ దళిత బాలికను దుండగులు బెదిరించి, వీడియోలు చిత్రించి 6 నెలలుగా 14 మంది అత్యాచారం చేసి బాలిక జీవితాన్ని నాశనం చేశారన్నారు. ఈ ఘటన మరకముందే అనంతనగరంలోని రామక్రిష్ణ కాలనీకి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని తన్మయిని ప్రేమ పేరుతో నీచుడు పిలుచుకుని వెళ్లి అతి కిరాతకంగా హత్య చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిత్రహింసలకు గురి చేసి బీర్ బాటిల్‌తో దాడి చేసి



హతమార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రేమ పేరుతో విద్యార్థిని నివంచించి ఇలా హత్య చేయడం దారుణంగా ఉందన్నారు. విద్యార్థిని తల్లి తండ్రులు 1వ పట్టణ పోలీస్ స్టేషన్‌లో తమ కుమార్తె కనిపించడం లేదని అనుమానితులను విచారించాలని ఫిర్యాదు చేస్తే నామ మాత్ర చర్యలతో నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. నిందితుల్లో ఏ రాజకీయ పార్టీ వారు ఉన్నా ఉపేక్షించకుండా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, వలి, ప్రకాష్, మసూద్, ఇర్ఫాన్, సిఐటియు నగర అధ్యక్షులు వెంకటనారాయణ, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పరమేష్ పాల్గొన్నారు.

## ఆధునిక ప్రపంచంలో విద్యా విధానం, సవాళ్లపై ఉపాధ్యాయులకు శిక్షణ శిబిరం

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం ఎల్లార్జి పాఠశాలలో ప్రిన్సిపల్ రెవరెండ్ ఫాదర్ బొంతు ప్రసాద్ ఆధ్వర్యంలో ఆధునిక ప్రపంచంలో విద్యా విధానము, సవాళ్లపై ఇంగ్లీషు, మ్యాథ్స్, సైన్స్ లో నిష్ణాతులైన ఫాతిమా కాలేజీ అధ్యాపకులు తెలుగు చిన్నప్ప, ఎం జె పి సంఘం జూనియర్ కళాశాల అసిస్టెంట్ ప్రిన్సిపాల్ కె అశోక్ హజరై ఎల్‌ఆర్ జి పాఠశాల ఉపాధ్యాయులకు శిక్షణను ఇచ్చారు. ముందుగా పాఠశాలకు కరస్పాండెంట్‌గా నూతనంగా విచ్చేసిన రెవ. ఫాదర్ కొంగా శేఖర్‌కు ఘనస్వాగతం పలికారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. ఆధునిక ప్రపంచంలో విద్యను ఏ విధంగా బోధించాలో, భవిష్యత్తులో ఎదుర్కోవాల్సిన సవాళ్లపై ఎంతో కూలంకషంగా వివరించి, ఉపాధ్యాయులకు తగు సూచనలు సలహాలు అందజేశారు. కార్యక్రమం పై పాఠశాల ఉపాధ్యాయులు సంతోషము వ్యక్తపరిచారు. కార్యక్రమంలో ఎల్ ఆర్ జి పాఠశాల యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.



## జేఎన్టీయూ పరీక్షా ఫలితాలు విడుదల



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం పరిధిలో మే నెలలో నిర్వహించిన పరీక్షలు ఫార్మా.డి. ఐదవ సంవత్సరం (ఆర్ 17) రెగ్యులర్, సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఆదేశాలతో విడుదల చేసినట్లు డైరెక్టర్ అఫ్ ఎవాల్యుయేషన్ ఆచార్య వి. నాగ ప్రసాద్ నాయుడు కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య ఎ.పి. శివ కుమార్ అడిషినల్ కంట్రోలర్స్ ఆచార్య జి.శంకర్ శేఖర్ రాజు, డాక్టర్ ఎస్. శ్రీధర్, డాక్టర్ ఎం. అంకారావు ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా ఫలితాల కోసం జేఎన్టీయూఏ వెబ్ సైట్ ను సంప్రధించాలని తెలిపారు.

## నేటి నుండి విత్తన వేరుశనగ పంపిణీ ప్రారంభం

అమరాపురం మేజర్ న్యూస్ జూన్ 09: మండల వ్యాప్తంగా రైతు సోదరులకు మంగళవారం అంటే నేటి నుండి మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో విత్తన వేరుశెనగ పంపిణీ కార్యక్రమం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి మంజునాథ్ తెలియజేశారు. కావున రైతులందరూ రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేసుకున్న రైతులందరూ నేటి నుండి రైతు సేవ కేంద్రానికి వెళ్లి విత్తన వేరుశనగా తీసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సూచించారు.

# ఘనంగా ఎస్‌టియు ఆవిర్భావ దినోత్సవం

అనంతపురము, మేజర్ న్యూస్: సోమవారం ఎస్ టి యు జిల్లా కార్యాలయము నందు జిల్లా అధ్యక్షుడు నీలూరు రమణా రెడ్డి అధ్యక్షతన 79 సంవత్సరాల ఆవిర్భావ వేడుకలలో జెండా ఆవిష్కరించి, వీణా విజయరామరాజు ముఖ్యం మొహిద్దీన్ గారులకు ఘనంగా నివాళులు అర్పించారు, ఆవిర్భావ వేడుకలలో జిల్లా అధ్యక్షుడు ఎన్ రమణా రెడ్డి జిల్లా నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యమ కాలంలో స్వర్గీయ వీణా విజయరామరాజు, ముఖ్యం మొహిద్దీన్, వి.పి రాఘవాచారి, పెర్నా శ్రీరామ మూర్తి లాంటి నాయకులు ఉద్యమాల ద్వారా ఐదు సంవత్సరాలకు ఒకసారి వేతన సవరణను, ట్రిపుల్ బెనిఫిట్ స్కీ మ్ ద్వారా పెన్షన్, గ్రాట్యుటీ,కమ్యుటేషన్ ,కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు డిఏ పొందే సౌకర్యాన్ని అందించారన్నారు, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి సూర్యుడు మాట్లాడుతూ అప్రెంటిస్ రద్దును, 010 హెడ్ కింద జీతాలను కౌన్సిలింగ్ విధానంలో ఉపాధ్యాయ బదిలీలను ఇలాంటి అనేక సౌకర్యాలు సౌలభ్యాలు ప్రాతినిధ్యాలు ఉద్యమాల ద్వారానే ఆనాటి నాయకులు సాధించారని వారిని స్ఫూర్తిగా తీసుకొని నేటి నవతరం నాయకులు విద్యారంగం మరియు ఉపాధ్యాయ క్షేత్రంలో పేరుకుపోయిన




సమస్యల పరిష్కారానికి నడుం బిగించాలని వారు అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ ఆవిర్భావ వేడుకలలో రాష్ట్ర కార్యదర్శి కె చంద్రశేఖర్,మాట్లాడుతూ ఎస్ జి టి లకు మాన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహించాలని డిమాండ్ చేయడ మైనది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కౌన్సిలర్ కె కృష్ణమూర్తి, జిల్లా అదనపు కార్యదర్శి వి రాజశేఖర్, జిల్లా కార్యదర్శి జి మల్లిఖార్జున, నారాయణ స్వామి, మండల నాయకులు రాజు, రామకృష్ణ తదితరులు తదితరులు పాల్గొన్నారు.



## దాతల సహకారంతో అన్నదానం

శింగనమల,మేజర్ న్యూస్ : శింగనమల నియోజకవర్గంలోని పుట్లూరు మండలంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం సమీపంలోని శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి గుడి వద్ద 86 వ సోమవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు దాతలు తెలియజేశారు. అన్ని దానాలకన్న అన్నదానం చాలా గొప్పదని వారు తెలియజేశారు. పురాతనమైన గుడి అభివృద్ధి పనులు కూడా చేపడుతున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు ఓబులేసు, సుబ్బయ్య, గంగాధర్,రామచంద్ర రెడ్డి, బిజెపి అసెంబ్లీ కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

**– జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా డోన్ రామంజినేయులు, వి. రామకృష్ణ**




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఏఐటీయూసీ అనుబంధ ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం అనంతపురం జిల్లా నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా డోన్ రామాంజనేయులు, వి రామకృష్ణలు ఎన్నికయ్యారు. ఈనెల 8న సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం అనంతపురం జిల్లా ఐదవ మహాసభలలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సత్యనారాయణ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి జె. రాజారెడ్డి, జిల్లా అధ్యక్షులు రాజేష్ గౌడ్ ఆధ్వర్యంలో 25 మంది కౌన్సిల్ తో నూతన కమిటీ ఎన్నుకున్నారు. నూతన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతో పాటు ఉపాధ్యక్షులుగా రాముడు, దుర్గప్ప, జిల్లా కార్యదర్శులుగా లక్ష్మన్న, నెట్టికంటి, కోశాధికారిగా శీనాలను ఎన్నుకున్నారు. నూతన జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ డోన్ రామాంజి, వి. రామకృష్ణ భవన నిర్మాణ కార్మిక సంఘం ఐదవ జిల్లా మహాసభలలో భవన నిర్మాణ కార్మికుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేసినట్టు తెలిపారు. ముఖ్యంగా భవన నిర్మాణ కార్మిక సంఘం పునరుద్ధరించాలని, గత టిడిపి, వైసిపి ప్రభుత్వాలలో భవన నిర్మాణ సంక్షేమ బోర్డు నుంచి సంక్షేమ పథకాలకు దారి మళ్లించిన వేల కోట్ల రూపాయలను.... తిరిగి సంక్షేమ బోర్డుకి జమ చేయాలని, కార్మికులకు పెండింగ్లో ఉన్న క్లెయిమ్స్‌ను పరిష్కరించాలని, బోర్డు ద్వారా కార్మికులు అందించాల్సిన సంక్షేమ పథకాలు అన్నిటిని అందించాలని సంఘం ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులను కలుపుకొని పోరాటాలు ఉధృతం చేస్తామని వారు తెలిపారు.

## రైతులకు 90శాతం సబ్సిడీతో విత్తనాలు అందించాలి

**– ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి.మల్లికార్జున**

అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :ఉమ్మడి అనంతపురము జిల్లాలో వరుస కరవులు దృష్ట్యా రైతాన్నలకు 90శాతం సబ్సిడీతో ఖరీఫ్ సీజన్ సాగు చేసి అన్ని పంటల విత్తనాలు నాణ్యతతో పంపిణి చేయాలని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి సి.మల్లికార్జున మల్లికార్జున డిమాండ్ చేశారు. రైతు సంఘం రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం అనంతపురము రూరల్ తహశీల్దార్ కార్యాలయం వద్ద జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సి.మల్లికార్జున మాట్లాడుతూ ఎన్నికల ముందు కూటమి నేతలు ప్రతి సంవత్సరం రైతాన్నలకు అన్నదాత సుఖీభవ పథకం కింద రూ. 20 వేలు ఇస్తామని హామీ ఇచ్చి...అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా ఇవ్వకుండా రైతులను మోసం చేసిందన్నారు. గ్రామ సభలు నిర్వహించి భూ యజమాని ప్రమేయం లేకుండానే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు వన్నారెడ్డి, సీపీఐ జిల్లా నాయకులు శ్రీకాంత్, రమేష్, గోవింద నాయక్, రాకెట్ల రాముడు, నగేష్, అక్కులప్ప, నరసింహులు, కుళ్లాయప్ప, మహేష్, ఇమామ్, సల్మాన్, రామాంజినేయులు, ముత్యాలు, తదితరులు పాల్గొన్నారు.




## భూమి హక్కుదారులకు న్యాయం చేయాలి

**– సిపిఐ జిల్లా కార్యదర్శి సి. జాఫర్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి గ్రామ పంచాయతీలోని సర్వేనెంబర్ 242లో 3.5 ఎకరాల భూమి హక్కుదారులకు చెందాలని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ కు సిపిఐ జిల్లా కార్యదర్శి సి జాఫర్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక శారద నగర్ లో నివాసం ఉంటున్న పిన్ని శ్రీనివాస్ గుప్తా కు మూడున్నర ఎకరాల భూమిని 1963 లో నుంచి సర్వేనెంబర్ 242 కక్కలపల్లి గ్రామ పొలంలో 3.5 ఎకరాల భూమిని కొనడం జరిగిందన్నారు. అప్పటినుండి ఈ భూమి మా హక్కు అనుభవంలో ఉన్నదన్న విషయాన్ని వినతి పత్రంలో పొందుపరచడం జరిగిందన్నారు. ఈ భూమిపై అనేక దఫాలుగా పంట రుణాలు కూడా తీసుకున్నారన్నారు. ప్రస్తుతం యాక్సిస్ బ్యాంక్ మార్ట్ గేజ్ కూడా ఉందన్నారు. ఈ మధ్యకాలంలో ఆ భూమిపై కొందరు కబ్జాదారులు అక్రమించుటకు ప్రయత్నిస్తున్నారు. వారికి అనేక ఇబ్బందులు పెడుతూ మే 31న చెన్నారెడ్డి మరియు 25 నుండి 30 మంది మాపై భౌతిక దాడులకు దిగి వారిని బెదిరించి దాడులు చేయడంతో తీవ్రంగా గాయపడ్డారన్నారు. అనంతపురం నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేసి ప్రభుత్వ హాస్పిటల్ నందు చికిత్స చేసుకొని జూన్ 2న ఎస్పీ కి కూడా ఫిర్యాదు చేసి దాడికి సంబంధించిన ఫోటోను వీడియోస్ అన్ని వారికి అందజేశారన్నారు. ఈ దురాగతలను బెదిరించి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి ఎన్. శ్రీరాములు, నగర సహాయ కార్యదర్శి బి.రమణ, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి సంతోష్ కుమార్ ,నగర సహాయ కార్యదర్శి అల్లిపీరా, అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్, శ్రీనివాస్ సురేంద్ర,తదితరులు పాల్గొన్నారు.

## కమ్మూరులో విత్తన వేరుశనక్కాయలు పంపిణీ..



కూడేరు మేజర్ న్యూస్ :కూడేరు మండల పరిధిలోని కమ్మూరు గ్రామ సచివాలయం నందు రైతులకు రాష్ట్ర ఎన్ డి ఏ ప్రభుత్వం సబ్సిడీ విత్తన వేరుసెనగకాయలు సోమవారం పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా రైతులు ప్రతి ఒక్కరూ రైతు సేవ కేంద్రం నందు నమోదు చేసుకోవాల్సిందిగా అగ్రికల్చర్ సిబ్బంది ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎక్కులూరి చిన్న రంగారెడ్డి. తెలుగుదేశం పార్టీ నాయకులు పెనకవర్ల ఎర్రిస్వామి. రైతు సేవ కేంద్ర సిబ్బంది, సచివాలయం సిబ్బంది అరవకూరు కమ్మూరు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం ప్రత్యేక చొరవ

**సమృద్ధిగా బోర్ నుండి నీరు..**



కూడేరు మేజర్ న్యూస్ : కూడేరు మండలం ఉదిరిపికొండ గ్రామం నందు గత 20 రోజులుగా తాగునీటి ఇక్కట్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరిగిన విషయం తెలిసినదే, త్రాగునీటి కోసం మహిళలు ఖాళీ బిందెలతో జాతీయ రహదారిపై రాస్తారోకో ధర్నా కార్యక్రమం చేపట్టిన తర్వాత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందన లేకపోవడంతో, గ్రామ ప్రజలు నీటి ఎద్దడిని నివారించడానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి త్రాగు నీటి కోసం సోమవారం బోరు వేయడం జరిగినది, నీరు పుష్కలంగా బయటికి రావడంతోగ్రామ ప్రజలు గంగా దేవికి ప్రత్యేక పూజలు చేశారు, ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ కుల్లాయి స్వామి, ఈ ఓ ఆర్ డి, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ నాగదివ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి పరమేష్,తెలుగుదేశం పార్టీ నాయకులు పోల మహేష్, వీరుపాక్ష, వీరభద్ర, తదితరులు పాలుగొన్నారు...

## విజన్-2047 ద్వారా శింగనమల నియోజకవర్గ అభివృద్ధికి యాక్షన్ ప్లాన్

**సీఎం వీడియో కాన్ఫరెన్స్ లో అభివృద్ధిపై సమీక్షించిన అధికారులు**



శింగనమల,మేజర్ న్యూస్ : విజన్- 2047 ద్వారా శింగనమల నియోజకవర్గ అభివృద్ధికి యాక్షన్ ప్లాన్ ను తయారు చేస్తున్నట్లు నియోజకవర్గ స్పెషలాఫీసర్ కేశవ నాయుడు తెలియజేశారు. ఈ సందర్భంగా స్వర్ణాంధ్ర విజన్ 2047 వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ప్రభుత్వ ఆయా శాఖల అధికారులతో కలిసి సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికై అహర్నిశలు పాటుపడుతున్నారని భవిష్యత్తు ప్రణాళికలో భాగంగా స్వర్ణాంధ్ర విజన్ 2047ను చేపట్టడం జరిగిందని తెలిపారు.అందులో భాగంగా రాష్ట్ర మొత్తం మీద ప్రభుత్వ అధికారులతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్ మీటింగ్ లో శింగనమల నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రణాళికలను యాక్షన్ ప్లాన్ యూనిట్ ద్వారా వివిధ శాఖల అధికారులకు అందజేశామన్నారు. శింగనమల నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్నో ప్రణాళికలను ఏర్పాటు చేశామని, వాటి అమలుకు కూడా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవ నాయుడు,రాష్ట్ర నాయి బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ య.ఆదినారాయణ, తహశీల్దార్ బ్రహ్మయ్య,ఎంపీడీఓ భాస్కర్ , నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ స్పెషల్ ఆఫీసర్ , ఎంపీడీఓలు సచివాలయ ఉద్యోగులు,ప్రభుత్వ అధికారులు,టిడిపి నాయకులు పాల్గొన్నారు.